**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం|| సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 08-08-2025 | సంపుటి : 11 | సంచిక : 185 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం
ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ది
నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం..రూ.4,000కు పెంపు
గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలోకి చేనేత రంగం
చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు

మంగళగిరి,ఆగస్ట్7: రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ది చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు-గా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారని అన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు- చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టు-కున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి. ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం. ఇప్పటికే 2 వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు- జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' ముఖ్యమంత్ర వివరించారు. చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు- చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. టీ-డీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి



ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగం చేనేత రంగం. దాదాపు 1,22,644 కుటు-ంబాలు ఈ రంగంలో ఉన్నాయి. అధికారంలో ఉంటే మేలు చేశాను... ప్రతిపక్షంలో ఉంటే మీ తరపున పోరాటాలు చేశాం. 2014-2019 మధ్య రూ.110 కోట్లతో చేనేత కళాకారుల రుణాలు మాఫీ చేశాం. 55,500 మంది కార్మికులకు రూ.2 లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలిచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మరమగ్గాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు- ఖర్చు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు.

# వెనక్కు తగ్గేదే లే.. ట్రంప్‌కు మోదీ స్ట్రాంగ్ కౌంటర్..




న్యూఢిల్లీ, ఆగస్టు 07: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్‌నేషనల్ కాన్ఫిరెన్స్‌లో మోదీ మాట్లాడుతూ.. 'మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్ధమే. భారత్ కూడా సిద్ధమే'అని స్పష్టం చేశారు.

# ప్రజలు ఛీత్కరించినా బుద్ది మారదా

## తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం

అమరావతి,ఆగస్ట్7: తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు- తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు-లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి




దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

# కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

## చేనేత కళాకారులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు
## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,ఆగస్ట్7: చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన



దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

# పేదలకు మెరుగైన వైద్యం

## వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం
## చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి

నూజివీడు,ఆగస్ట్7:పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర



గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08 ,832లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు,

# విదేశాంగ విధానంలో మోదీ ప్రభుత్వం ఫెయిల్ : మల్లికార్జున్ ఖర్గే

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదనంగా 25శాతం పన్నులు ప్రకటించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో పన్నులు విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. దాంతో భారత్ నుంచి అమెరికా మార్కెట్‌కు వెళ్లే వస్తులపై మొత్తం 50శాతం పన్నులు విధించనున్నారు. అయితే, ట్రంప్ టారిఫ్స్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుర్పించారు. సుంకాలు నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానం వైఫల్యంగా అభివర్ణించారు.భారత దౌత్యం బలహీనంగా, గందరగోళంగా కనిపిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రధాని మోదీ పూర్తిగా విఫలమయ్యారని.. ట్రంప్ నిరంతరం భారత్‌పై ఒత్తిడిని తీసుకువస్తున్నారని ఆరోపించారు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తుండడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ట్రంప్.. భారత్ నుంచి అమెరికాకు వచ్చే అనేక ఉత్పత్తులపై అదనంగా 25శాతమ్ల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ 25శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమలులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే 25శాతం అదనపు సుంకాలను ప్రకటించారు. దాంతో మొత్తం సుంకాలు 50శాతానికి చేరాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు.అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోలేకపోయారని.. మంత్రులు నెలల నుంచి చర్చల గురించి మాట్లాడుతున్నారని.. మరికొందరు వాషింగ్టన్‌లో మకాం వేసినా ఏం జరుగలేదన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 08-08-2025

## గ్రేట్ అమెరికానా... గ్రేవ్ అమెరికానా...

మేక్ అమెరికా గ్రేట్ అగైన్‘ నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీగా ప్రతీకార సుంకాలు విధిస్తున్నారు. తమ దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవాలని చూస్తున్నారు. ఎవడేమైపోతే నాటకేంటి అనుకుంటూ.. మిత్ర దేశాలను శత్రువుగా మార్చుకుంటున్నారు. ఇప్పటికే భారత్, చైనా వంటి దేశాల నుంచి దిగుమతులపై 25 శాతం వరకు సుంకాలు విధించారు. అయితే, ఈ ధోరణి అమెరికా ఆర్థిక వ్యవస్థపై విపరీత పరిణామాలను కలిగించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సుంకాలు అమెరికా స్టాక్ మార్కెట్లను దెబ్బతీసిన దాఖలాలు ఇప్పటికే కనిపించాయి, దీర్ఘకాలంలో ఇవి ఆర్థిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉంది.25 శాతం సుంకాలు విధించడం వల్ల దిగుమతి వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతాయి, దీని ఫలితంగా అమెరికాలో ద్రవ్యోల్బణం స్వల్పకాలంలో 2.4 శాతం, దీర్ఘకాలంలో 1.2 శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సామాన్య అమెరికన్లపై ఏడాదికి సుమారు రూ.2 లక్షల అదనపు ఖర్చును మోపుతుంది. దిగుమతులు తగ్గినప్పటికీ, అమెరికా సొంతంగా ఈ వస్తువులను ఉత్పత్తి చేయలేకపోతే, అధిక ధరలకు దిగుమతులు చేసుకోవడం తప్పనిసరి అవుతుంది. ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుంది, జేపీమోర్గాన్‌చేజ్ ఇన్‌స్టిట్యూట్ అంచనా ప్రకారం, ఈ సుంకాల వల్ల అమెరికా కంపెనీలపై సుమారు రూ.7 లక్షల కోట్ల భారం పడవచ్చు. ఈ ఒత్తిడిని తట్టుకోవడానికి కంపెనీలు రెండు మార్గాలను ఎంచుకోవచ్చు. ఒకటి, వస్తువుల ధరలను పెంచడం.. రెండు, లాభాలను తగ్గించుకోవడం. ధరలు పెంచితే, వినియోగదారులపై భారం మరింత పెరుగుతుంది, లాభాలు తగ్గితే, కంపెనీల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటుంది. ఈ రెండు పరిస్థితులు అమెరికా ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావితం చూపుతాయి.ట్రంప్ సుంకాలకు ప్రతిగా ఇతర దేశాలు కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది అమెరికా ఎగుమతులను తగ్గించి, ఆర్థిక వ్యవస్థలో కీలక రంగాలను బలహీనపరుస్తుంది. నిపుణుల అంచనా ప్రకారం, అంతర్జాతీయ వాణిజ్యం 50 శాతం వరకు క్షీణించవచ్చు. అమెరికా ఎగుమతులు తగ్గడం వల్ల ఉపాధి అవకాశాలు, ఆర్థిక ఉత్పత్తి, మొత్తం జీడీపీపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. ఈ వాణిజ్య యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టవచ్చు. సుంకాల వల్ల జీడీపీ తగ్గడం, ద్రవ్యోల్బణం పెరగడం వల్ల అమెరికన్ డాలర్ విలువ బలహీనపడే అవకాశం ఉంది. కొందరు నిపుణులు డాలర్ విలువ 50 శాతం వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంలో బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) స్వంత వాణిజ్య కరెన్సీని అభివృద్ధి చేసే అవకాశం ఉంది, ఇది డాలర్‌ను ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా ఉన్న స్థానం నుంచి దిగజార్చవచ్చు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టం కలిగిస్తుంది. దీంతో గ్రేట్ అమెరికా కాస్త గ్రేవ్(శ్మశానం) అమెరికాగా మారే ప్రమాదం ఉంది అమెరికా అధ్యక్షుడు.. ప్రస్తుత అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తన అసహనం మరోసారి చూపించారు. భారత్‌పై ఇప్పటికే విధించిన 25 శాతం దిగుమతి సుంకాలను రెట్టింపు చేస్తూ.. వాటిని 50 శాతానికి పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన భారత్‌కు ఆర్థికంగా భారీ షాక్‌గా మారనుంది.వైట్‌హౌస్‌కు చెందిన వర్గాల ప్రకారం.. రష్యా నుంచి భారత్ భారీగా చమురు దిగుమతి చేస్తోందన్న కారణంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా విధించిన ఆంక్షలను పక్కనబెట్టి, భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందన్నదే ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు.భారతీయ ఉత్పత్తులపై 50 శాతం దిగుమతి సుంకం విధిస్తే.. టెక్స్‌టైల్, ఆటోపార్ట్స్, కెమికల్స్, స్టీల్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇప్పటికే అమెరికా మార్కెట్‌లో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సుంకం పెంపుతో భారత దిగుమతులు మరింత ధర పెరిగి, వినియోగదారులకు దూరమవుతాయి.ట్రంప్ నిర్ణయం అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంతో ఇప్పటికే ప్రపంచ వాణిజ్యంలో గందరగోళం నెలకొన్న సమయంలో, భారత్‌పై ఈ విధమైన ఆర్థిక ఒత్తిడిని పెంచడం ప్రస్తుత పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.ఇందుకు సంబంధించి అధికారికంగా భారత ప్రభుత్వం నుంచి స్పందన ఇంకా రాలేదు. అయితే గతంలో కూడా ఇలాంటి పరిస్థితుల్లో భారత్ సంయమనం పాటిస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించిన సందర్భాలున్నాయి. తాజా నిర్ణయం నేపథ్యంలో కూడా కేంద్రం ఆర్థిక, విదేశాంగ శాఖలు తగిన చర్యలు తీసుకుంటాయని భావిస్తున్నారు.ట్రంప్ మరోసారి తన ‘అమెరికా ఫస్ట్’ విధానాన్ని పదిమార్లు బలంగా వెల్లడించారు. అయితే ప్రపంచ మిత్ర దేశాలతో సంబంధాలు పాడుచేయడం ఎంతవరకు సరైన విధానమో అనేది ప్రశ్నార్థకంగా మారింది. భారత్‌పై పెరిగిన ఈ సుంక భారం.. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు గండికొడతుందా? లేక భారత్ వ్యూహాత్మకంగా దీన్ని అధిగమిస్తుందా? చూడాల్సి ఉంది

# సింగరేణి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

కమాన్ పూర్ ,సింగరేణి దీర్ఘకాలిక సమస్యల ను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐఎన్టీయుసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన, పలు సమస్యల పరిష్కారానికైసంస్థ చైర్మన్ కు వినతి పత్రం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో ఓసి1 కార్మికులతో కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మేనేజర్ కు సమస్యల వెల్లువ అందజేశారు. సింగరేణి కార్మికులు చాలా రోజులనుండి ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియూసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలు, ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి సూచన మేరకు కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఓసీ1 గనిలో ఉద్యోగులు నల్ల రిబ్బన్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ మేనేజర్ ద్వారా సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులు సమస్యల సాధనకై ఐఎన్టియుసి గతం నుండి పోరాటం చేస్తున్నట్లు పేర్కొంటూ ఈ వినతి పత్రంలో పలు ముఖ్యమైన సమస్యలైన మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని, అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, ఎన్నో

### ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్.

ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, కార్మికుడి సంవత్సర జీతంలో మూడు నెలలు ఆదాయపు పన్ను కట్టడానికే సరిపోతున్నదని, అధికారుల లాగా పేర్క్ పై ఆదాయపు పన్ను మాఫీ చేయాలని, సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, 18 నెలలుగా నిర్వహించని సేఫ్టీ ట్రైపార్టైట్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని, ఏరియాలో చాలా క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వాటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని, ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలని మైన్ యాక్సిడెంట్ కు గురైన కార్మికుడిని ముందుగా డిస్పెన్సరీకి తీసుకువెళ్లడం తర్వాత వెంటనే ఏరియా ఆసుపత్రి నుండే డైరెక్టుగా రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని, 35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని, ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల సమస్యను వెంటనే తీర్చాలని, వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్న దాదాపు 3700 విజిలెన్స్ కేసులను లోక్ అదాలత్ ఏర్పాటు చేసి ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని, మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు మరియు విభాగాలల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్ట్ రూమ్లు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ పేర్కొన్నారు. అలాగే ఆర్జీ3 మరియు అడ్రియాలా ఏరియాలోని రోడ్డు మరమ్మతులు, నీటి సమస్యలు, సీఎంపిఎఫ్ చిట్టిలలో అవకతవకలు, ఆపరేటర్ల పదోన్నతి, ఏఎల్పి గనిలో మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలు, మౌలిక సదుపాయాలు, ఓసీ1 యస్‌డడిలో సైకిల్ షెడ్డు నిర్మాణం, ఓసి1 గనికి 8వ కాలనీ నుంచి వచ్చే రోడ్డు మరమ్మతులు, ఓసీ1 గనిలో యంత్రాల పనితీరు, కొరత తదితర సమస్యలను విన్నవించి పరిష్కార దిశలో సత్వర చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల సమక్షంలో మేనేజర్ గారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి, ఏరియా కోశాధికారి కొలిపాక సారయ్య, నాయకులు సయ్యద్ సలీం, ఎం ప్రభాకర్ రెడ్డి, రవికుమార్, చంద్రయ్య, రామచంద్రారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీసా కష్టాలు




హైదరాబాద్, ఆగస్టు 7, ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో అక్రమంగా ఉండేవారిని నియంత్రించేందుకు కొత్తగా వీసా బాండ్ విధానం ప్రవేశ పెట్టింది. ఎంపిక చేసిన దేశాల పర్యాటకులు, వ్యాపార వీసాదారులకు దాదాపు రూ.13 లక్షల వరకు బాండ్ చెల్లించాల్సి ఉంటుంది. గడువులోగా తిరిగి వెళితే ఆ డబ్బు తిరిగి వస్తుంది. ఈ విధానం ఆగస్టు 20 నుంచి అమల్లోకి రానుంది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఈ కొత్త నిబంధనలు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో వేచి చూడాలి.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అమెరికాలో అక్రమంగా ఉండేవారిని వారి స్వస్థలాకు పంపించిన ఆయన కఠిన నియమ నిబంధనలు తీసుకు వస్తున్నారు. అయితే తాజాగా అమెరికాలో అక్రమంగా ఉండేవారిని (వీసా ఓవర్‌స్టే) నియంత్రించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. బీ1, బీ2 వీసా దరఖాస్తుదారుల కోసం కొత్తగా 12 నెలల పాటు అమలు చేయనున్న వీసా బాండ్ పైలట్ కార్యక్రమాన్ని అమెరికా విదేశాంగ శాఖ ప్రారంభించింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఎంపిక చేసిన కొన్ని దేశాల నుంచి వచ్చే పర్యాటకులు, వ్యాపార వీసాదారులకు 15,000 డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ.13 లక్షలు) వరకు బాండ్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికులు అమెరికా నుంచి గడువులోగా తిరిగి వెళ్లినట్లయితే ఈ బాండ్ మొత్తాన్ని వారికి తిరిగి చెల్లిస్తారు.ఈ కొత్త పైలట్ కార్యక్రమం ఆగస్టు 20వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉండిపోయే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని తీసుకువచ్చారు. ఈ కొత్త విధానం పౌరులు అమెరికాలో అక్రమంగా ఉండటానికి ప్రయత్నించకుండా నిరోధించగలదని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే ఏ దేశాలకు ఈ నిబంధన వర్తిస్తుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉండిపోయే వారి శాతం ఎక్కువగా ఉన్న దేశాలకు ఈ నిబంధనలు వర్తించవచ్చని నిపుణులు భావిస్తున్నారు.ఈ బాండ్ విధానం వల్ల అమెరికాకు ప్రయాణించాలనుకునే వారికి ఆర్థికంగా పెద్ద భారం పడనుంది. పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసేవారు కూడా 15,000 డాలర్ల వరకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం చాలా మందికి అందుబాటులో లేకపోవచ్చు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి వచ్చే పర్యాటకులకు, విద్యార్థులకు, చిన్న వ్యాపారవేత్తలకు ఇది ఒక పెద్ద ఆర్థిక సవాలుగా మారనుంది. ఈ నిర్ణయం వీసా దరఖాస్తు ప్రక్రియను మరింత సంక్లిష్టంగా మార్చడంతో పాటు అమెరికా పట్ల అంతర్జాతీయ పర్యాటకులలో ఉన్న ఆకర్షణను తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వలస విధానాలు, వీసా నిబంధనలను కఠినతరం తేశారు. ఈ తాజా నిర్ణయం కూడా అదే విధానంలో భాగమని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఈ విధానంపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇది అంతర్జాతీయ ప్రయాణాలకు ఆటంకం కలిగించడమే కాకుండా, విదేశాల నుంచి అమెరికాకు వచ్చే టాలెంట్, పెట్టుబడులను కూడా ప్రభావితం చేస్తుందని కొందరు వాదిస్తున్నారు. ఈ పైలట్ కార్యక్రమం 12 నెలల పాటు అమలులో ఉంటుంది. దాని ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో శాశ్వత విధానాన్ని రూపొందించాలా వద్దా అనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. చూడాలి మరి ముమ్మందు ఏం జరగనుంది అనేది.

# పెంచికలపేట రోడ్డుకు మంత్రి శ్రీధర్ బాబుతో మహర్దశ.

### ప్రారంభం కానున్న రోడ్డు పనులు.

కమాన్ పూర్ ,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పెంచికల పేట రోడ్డుకు మహర్దశ కలగనుంది.మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో పెంచికల పేట రోడ్డు పనులకు నేడో రేపో పనులకు మోక్షం కానుంది. ఇటీవల వ్యవసాయ మార్కెట్ కమిటీ సన్మాన సభలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాట్లాడుతూ పెంచికలపేట రోడ్డు పనులు ప్రారంభం కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పనులు ప్రారంభమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. మూడు కిలోమీటర్ల రోడ్డుకు నాలుకోట్ల 5 లక్షలు మంజూరైనట్లు మంత్రి ఆ సభలో తెలియజేశారు. అలాగే ఎఫ్ సి ఐ గేట్ వరకు మరో ఏడు కోట్ల 9 లక్షలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మంత్రి సభలో తెలియజేశారు. ఆ నిధులు సైతం త్వరలో విడుదలవుతాయని మంత్రి సభలో తెలియజేశారు .కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం నుండి పెంచికల్ పేట్ జంక్షన్ ( గ్రామ పంచాయతీ కి వెళ్లి రహదారి మూలమలుపు) వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు మరికొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఇటీవల ఆ రహదారి నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థ కు చెందిన పిడిఆర్ ప్రతినిధి విజయేందర్ రెడ్డి వారితో పాటు ఇంజనీర్ అనుదీప్ రహదారిని పరిశీలించారు. ఈ రహదారి నిర్మాణానికి రూ, 4 కోట్ల 5 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇప్పుడు ఈ రహదారి నిర్మాణంలో థార్ రోడ్డుతో పాటు సిమెంట్ బిట్ రోడ్లు కొన్ని చోట్ల వేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఇప్పట్లో సిమెంట్ రోడ్డు పనులు నిర్వహించడం పూర్తి చేసినంకా వర్షాలు తగ్గాక థార్ రోడ్డు పనులు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరుయై నెలలు గడుస్తున్న ఇంకా పనులు చేపట్టడం లేదని పీ. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా.. ఆ కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి త్వరిత గతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆ కాంట్రాక్ట్ సంస్థ త్వరలోనే పనులు చేపట్టెందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది.

# పీ.హెచ్.సీల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**డొంకేశ్వర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్**

**ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియా సందర్శన**

నిజామాబాద్, ఆగస్టు 07 : ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ చికిత్సలతో పాటు గర్భిణీలకు స్థానికంగానే సుఖ ప్రసవాలు (కాన్పులు) కూడా చేయాలని అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, సహకార సంఘం ఎరువుల గోడౌన్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు. ముందుగా, పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్, ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ తో పాటు దీని పరిధిలోని ఆరు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన బ్లడ్ శాంపిల్స్ ను డీ.హబ్ కు పంపిస్తున్న తీరును పరిశీలించారు. వ్యాక్సినేషన్, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల అమలు, ఏ.ఎన్.సీ చెకప్ లు, గ్రామాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలు గురించి ఆరా తీశారు. సుశిక్షితులైన స్టాఫ్ నర్స్ ఉన్నప్పటికీ స్థానికంగా కాన్పులు ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతీ నెల కనీసం రెండు కాన్పులు స్థానికంగా జరిగేలా కృషి చేయాలని, గర్భిణీలకు స్థానిక పీ.హెచ్.సీలో డెలివరీ చేసే సదుపాయం అందుబాటులో ఉందని ఏ.ఎన్.ఎంలు, ఆశాల ద్వారా వివిధ సమావేశాలలో మహిళలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభాంకర్ కు సూచించారు. నార్మల్ డెలివరీలతో పాటు, అన్ని రకాల వైద్య సేవలు పీ.హెచ్.సీల ద్వారా అందినప్పుడే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం పెంపొందుతుందని అన్నారు. కాగా, పీ.హెచ్.సీ పనితీరు చక్కగా ఉందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక



పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సాబేర బేగంలను ఆదేశించారు. విద్యార్థులు ముఖ హాజరు నమోదును పరిశీలించగా, పలువురు విద్యార్థులు హాజరును ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయకపోవడాన్ని గమనించారు. ఎం.ఈ.ఓ రామకృష్ణను ఫోన్ ద్వారా ఈ విషయమై కలెక్టర్ ప్రశ్నించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం అమలును ఎందుకు పర్యవేక్షించడం లేదని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సాంకేతిక ఇబ్బంది ఉంటే, సంబంధిత విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని, బహుళ ప్రయోజనాలను ఆశిస్తూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ హాజరు విధానం నూటికి నూరు శాతం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు ? మన బడి కింద నూతనంగా నిర్మించిన తరగతి గదుల గోడలపై పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇంకనూ ఏమైనా సదుపాయాలు అవసరం ఉంటే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులో ఉన్న క్రీడా పరికరాల గురించి ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల సేల్ పాయింట్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో సమీక్ష జరిపారు.

# ఉపాధి హామీ అమల్లోకి కొత్త రూల్

హైదరాబాద్, ఆగస్టు 7, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశంమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి. ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు చేస్తారు. లేకపోతే వేతనాలు నిలిపివేయబడతాయి. ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనిం చాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను తీసుకుంటే.. 4 లక్షలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. చాలా గ్రామాల్లో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లి వేతనాలు పొందుతున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. ప్రజాప్రతినిధుల బంధువులు, క్షేత్ర సహాయకుల కుటుంబీకులు కూడా మస్టర్లలో తప్పుడు హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్రం ఔటఓూ యాప్‌ను తీసుకొచ్చినా.. కొందరు దానిని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. సినీ సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఫోటోలను అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారు. ఈ కొత్త వఖజఅ విధానం ద్వారా ఈ అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వేములవాడ ఆలయానికి 693 కోట్లు

కరీంనగర్, ఆగస్టు 7, తెలంగాణ సర్కార్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం దాదాపు 693 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ మొత్తంతో భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ స్థలం, షాపింగ్ కాంప్లెక్స్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పుణ్యక్షేత్రం రూపురేఖలు ఎలా మారనున్నాయో తెలియాలంటే కొన్నాళ్ల పాటు వేచి చూడక తప్పదు. ఇక ఆలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. అధికారంలోకి వచ్చిన పార్టీలు రాష్ట్ర అభివృద్ధితో పాటుగా.. అనేక ఇతర అంశాలపై కూడా దృష్టి సారిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. భారీగా నిధులు కేటాయిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. యాదాద్రి కోసం కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించింది. ఆ వివరాలు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.693.25 కోట్లు కేటాయించింది. వేముల వాడ ఆలయ అభివృద్ధితో పాటు గుడికి వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంపై తెలంగాణ సర్కార్ దృష్టి సారించింది. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ్మా స్వామి ఆలయం మాదిరిగా.. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.693.25 కోట్లు కేటాయించింది. ఈమొత్తం నుంచి తొలి విడతలో భాగంగా విడుదల చేసిన రూ.108.25 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. రెండో విడతలో రూ.285 కోట్లు.. మూడో విడతలో రూ.100 కోట్లు విడుదల చేయనుంది. అలానే 2027-28 సంవత్సరంలో నాలుగో విడతలో రూ.250 కోట్ల నిధులు మంజూరు చేయనున్నారు.ఈమొత్తం నిధులతో.. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపి ఉంచేందుకు పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేయనున్నారు. అలానే భక్తులకు సౌకర్యాల కల్పించడం కోసం వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మాత్రమే కాక.. పరిసర ప్రాంతాల్లోని ఆలయాలను కూడా పునరుద్ధరించనున్నారు. స్వామి వారి ఆలయ ప్రాంగణ సమీపంలోని దుకాణాలు, ఇతర వ్యాపారాలు నిర్వహించే వారికి ప్రత్యేక షెడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని భావిస్తున్నారు. ఇప్పటికే రేవంత్ సర్కార్ వేములవాడ ఆలయం కోసం వందేళ్లకు సరిపడా మాస్టర్ ప్లాన్ని రెడీ చేసిన సంగతి తెలిసిందేరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో వెలసిన శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరుడు.. సతీసమేతంగా లింగ రూపంలో దర్శనమిస్తాడు. ఈ ఆలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందింది. వేములవాడలోని ఈ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని పశ్చిమ చాళుక్యుల కాలంలో క్రీస్తు శకం 750-973 మధ్య కాలంలో నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ ఆలయం కోడె మొక్కులకు ప్రసిద్ధి చెందింది.

# కాళేశ్వరం... శాపమా...వరమా



హైదరాబాద్, ఆగస్టు 7, రెండేళ్ల క్రితం వరకు తిరుగులేని శక్తిగా వెలుగొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఇప్పుడు ఇంటాబయటా పెనుసవాళ్లను ఎదుర్కొంటోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతోంది. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, అంతర్గత కలహాలు, పార్టీ నాయకత్వం ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వంటి పరిణామాలు బీఆర్ఎస్ బలహీనపడుతుందనే అభిప్రాయానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ వరిణావమాలన్నీ పార్టీ హార్డ్‌కోర్ కార్యకర్తలు, అభిమానులను కలవరపెడుతున్నాయి.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రతిష్టాత్మకంగా భావించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు ఆ పార్టీకి పెను శాపంగా మారింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా బాధ్యత వహించాలని పేర్కొనడం కేసీఆర్ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసింది. ఒక ప్రాజెక్ట్ వైఫల్యం, దానిపై వచ్చిన అవినీతి ఆరోపణలు పార్టీ నైతిక బలంపై ప్రభావం చూపుతాయి. ఈ నివేదిక బీఆర్ఎస్ కేడర్‌లో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందన్నది నిర్వివాదాంశం. వీటికి తోడు గొర్రెల స్కామ్, ఫోన్ ట్యాపింగ్ కేసు, కేటీఆర్‌పై ఫార్ములా కార్ రేస్ కేసు వంటివి కూడా పార్టీకి ప్రతికూలంగా మారాయి.కాళేశ్వరం సంక్షోభం ఒకవైపు ఉండగానే, మరోవైపు బీఆర్ఎస్ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కవిత వ్యవహారశైలి పార్టీలో గందరగోళానికి కారణమవుతోంది. సొంత పార్టీ నాయకులపై, ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పరోక్ష విమర్శలు చేస్తూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత ఆధిపత్య పోరును స్పష్టం చేస్తున్నాయి. ఈ కుటుంబ కలహాలు క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తున్నాయి. నాయకత్వంలో ఐక్యత లేకపోవడం పార్టీ పటిష్టతకు పెద్ద అవరోధంగా మారుతుంది. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లినప్పుడు తనకు పార్టీ అండగా లేదని పదే పదే చెబుతున్న కవిత, ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల కోసం పార్టీకి సంబంధం లేకుండా 72 గంటల నిరాహార దీక్షకు దిగారుఅధికారం కోల్పోయిన తర్వాత ఒక రాజకీయ పార్టీకి ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకం. కానీ బీఆర్ఎస్ ఈ విషయంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బలమైన ప్రతిపక్షంగా నిలబడటంలో బీఆర్ఎస్ నాయకత్వం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలోనూ నిశ్శబ్దంగా ఉంది. ఇది ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తోంది. ఇచ్చిన ప్రధాన వాగ్దానాల్లో రైతు రుణ మాఫీ, రైతు భరోసా వంటి వాటిని కూడా కాంగ్రెస్ సంపూర్ణంగా అమలు చేయలేని పరిస్తితి ఉంటే దీనిపై కేవలం మాజీ మంత్రి హరీష్ రావు లాంటి ఒకరిద్దరు నేతలు మాత్రమే ఆందోళన చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ పార్టీగా మారిన బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు కుటుంబేతర నేతల వైపు చూడాల్సి వచ్చినా ఎవరూ ఆ స్థాయిలో స్పందించలేని దుస్థితి.బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఊహాగానాలు కూడా పార్టీని మరింత బలహీనపరుస్తున్నాయి. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన అనుచరుల వద్ద ఈ ఊహాగానాలను ప్రస్తావిస్తూ పార్టీకి రాజీనామా చేయడం దీనికి తాజా ఉదాహరణ. ఇది పార్టీ నాయకత్వం, భవిష్యత్తుపై ఉన్న సందేహాలకు అద్దం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని నమ్ముకున్న నాయకులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కునే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలన్న కుట్ర జరుగుతోందంటూ స్వయంగా కేసీఆర్ కూతురు కవిత వ్యాఖ్యానించడం పార్టీ నేతలు ఇతర పార్టీలకు వలస వెళ్లేలా ప్రేరేపించినట్టయింది.బీఆర్ఎస్ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపకపోవడం, కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వంటివి పార్టీ నాయకత్వంలో ఉన్న స్తబ్దతకు నిదర్శనాలు. పార్టీ అధ్యక్షుడిగా, మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ క్రియాశీలకంగా వ్యవహరించకపోవడం కార్యకర్తల్లో నిరాశను కలిగిస్తోంది. ఒక బలమైన నాయకుడు లేకపోవడం వల్ల పార్టీని నడిపించేందుకు సరైన దిశానిర్దేశం కొరవడింది.ఈ పరిణామాలన్నీ బీఆర్ఎస్‌కు ఒక సవాల్‌గా మారాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదిక, కుటుంబంలో ఆధిపత్య పోరు, బలహీనమైన ప్రతిపక్ష పాత్ర, నాయకత్వ స్తబ్దత వంటి కారణాలు బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల చర్చ కూడా ఇదే రీతిలో సాగుతోంది. పార్టీ తిరిగి పుంజుకోవాలంటే కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని ప్రజలు, కార్యకర్తల నుంచి ఆశాభావం వ్యక్తమవుతోంది. కానీ బీఆర్ఎస్‌లోని ఈ పరిణామాలను కాంగ్రెస్, బీజేపీ సొమ్ము చేసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను తమ వైపు తిప్పుకోవాలన్న వ్యూహాలను రచించే సూచనలు కనిపిస్తున్నాయి.

# క్యూ ఆర్ కోడ్ తో సేవలు

ఖమ్మం, ఆగస్టు 7,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్నంగా క్యూఆర్ కోడ్ ఆధారిత ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఇకపై ప్రజలు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. ఈ పోర్టల్ ద్వారా పేరు, గ్రామం, సమస్య వివరాలతో పాటు అవసరమైన పత్రాలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు. దరఖాస్తులను పర్యవేక్షించేందుకు 24 మందితో కూడిన కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశారు.ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యేల ఇళ్లు లేదా కార్యాలయాల వద్ద గంటల తరబడి క్యూ కట్టడం సర్వసాధారణం. ఎమ్మెల్యే ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియక, ఉదయాన్నే వచ్చి వేచి చూసినా ఒక్కోసారి కలిసే అవకాశం లభించదు. ఈ నిరీక్షణకు, ప్రజల ఇబ్బందులకు ముగింపు పలకాలని సంకల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఒక వినూత్న పరిష్కారాన్ని ముందుకు తెచ్చారు. కేవలం ఒక క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసేలా ఒక ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ నూతన విధానం ద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లోని క్యూఆర్ కోడ్ స్కానర్‌తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అతికించిన కోడ్‌ను లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపే పీడీఎఫ్‌లోని కోడ్‌ను స్కాన్ చేయగానే పోర్టల్ తెరుచుకుంటుంది. అందులో దరఖాస్తుదారులు తమ పేరు, ఊరు వంటి ప్రాథమిక వివరాలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యను స్పష్టంగా వివరించవచ్చు. అంతేకాదు, సమస్యకు సంబంధించిన పత్రాలను కూడా సులభంగా అప్‌లోడ్ చేసి దరఖాస్తును సమర్పించవచ్చు. ఇలా దరఖాస్తు చేసిన ఫిర్యాదులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎక్కడున్నా వెంటనే పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తారు.ఈ ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు ఎమ్మెల్యే ఒక ప్రత్యేక కాల్ సెంటర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈ కాల్ సెంటర్‌లో మండలానికి ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది సిబ్బంది పనిచేస్తారు. వీరు దరఖాస్తుల స్థితిని పర్యవేక్షిస్తూ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తారు. మంగళవారం లాంఛనంగా ప్రారంభించిన ఈ నూతన విధానానికి అనూహ్య స్పందన లభించింది. మొదటిరోజే సుమారు 160 మంది వివిధ సమస్యలపై ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇది సాంకేతికతను ఉపయోగించుకొని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే చూపుతున్న చిత్తశుద్ధికి, దూరదృష్టికి నిదర్శనం కాగా, ఆయన ఐడియాకు ప్రజలు హ్యాట్సాప్ చెబుతున్నారు.

# రాజీవ్ స్వగృహ వేలం రూ.100 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 7, సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకుంటున్నారు. ప్రతీ నెల 30 శాతం వరకు డబ్బులను ఆదా చేసుకొని.. ఫ్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. ఇలా వారి సొంతింటి కలను సాకారం చేసుకుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో వాటిని కొనుగోలు చేసేందుకు పోటీ కూడా ఎక్కువగా ఉ ంటుంది. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరి కల సొంత ఇల్లు. దీనిని నిజం చేసుకోవడానికి చాలామంది తమ కష్టార్జితంలో కొంత భాగాన్ని పొదుపు చేస్తూ ఉంటారు. సాధారణంగా.. వేతనం పొందే వ్యక్తులు నెలవారీ ఆదాయంలో 30 శాతం వరకు ఆదా చేసి.. ఆ తర్వాత స్థలం లేదా ఇంటిని కొనుగోలు చేస్తుంటారు. ఇదిలా ఉంటే.. ఇల్లు కొనుగోలు చేసే వారికి అదనంగా ప్రభుత్వం తక్కువ ధరలకే ప్లాట్లను వేలం వేయడం వంటి కార్యక్రమాలు ఎంతో సహాయంగా నిలుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాజీవ్ స్వగృహ పథకం ద్వారా వేలం వేసిన ప్లాట్లకు తాజాగా భారీ స్పందన లభించింది. ఈ వేలంలో సుమారు రూ. 100 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మేడ్చల్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ విలువ అంచనాలకు మించి పెరిగిందడంలో ఈ వేలం మరోసారి రుజువు చేసింది. మంగళవారం జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడని ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి. వీటిలో కార్నర్ ఫ్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ఫ్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు. ఈప్రభుత్వం ఈ రకమైన వేలం ప్రక్రియను చేపట్టడం వల్ల ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం వస్తుంది. మరోవైపు.. రియల్ ఎస్టేట్ వ్యాపార మార్కెట్‌లో పెరుగుతున్న ధరల నేపథ్యంలో.. ప్రభుత్వం తక్కువ ధరలకే ఈ ప్లాట్లను వేలం వేయడం వల్ల సామాన్య ప్రజలకు కూడా సొంతింటి కలను నిజం చేసుకునే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా.. అభివృద్ధి చెందుతున్న నగరాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడం.. మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో ఇటువంటి వేలం పాటలు విజయవంతమవుతున్నాయి. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల ప్రాంతాలు, ముఖ్యంగా మేడ్చల్, శంషాబాద్, నార్సింగి, కీసర వంటి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

# ఘనంగా సింధూర్ సాముహిక కుంకుమర్చన

ఖమ్మం ఆగస్టు 7, జలాంజనేయ స్వామి ఆలయంలో దుర్గావాహిని ఆధ్వర్యంలో సింధూర్ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమం లో సుమారు వెయ్యి మంది మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. అర్చకులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి అర్చన చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కుంకుమార్చన కార్యక్రమానికి వచ్చిన మహిళలు. అన్యమత ప్రచారం, ఆడపిల్లలను ఓ కంట కనిపెట్టుకుని ఉండాలని సూచన చేశారు. కుంకుమార్చన కార్యక్రమం లో పాల్గొన్న వారికి నాణెం, పూజా సామాగ్రిని ఉచితంగా అందించిన నిర్వాహకులు. కుంకుమార్చన కార్యక్రమం విశిష్టత గురించి తెలిపిన ఆలయ అర్చకులు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విశ్వ హిందూ పరిషత్ దుర్గావాహిని అధ్యక్షురాలు కనగంటి నాగమణి ధన్యవాదాలు తెలిపారు.

# బర్త్ సర్టిఫికెట్ కు దరఖాస్తు చేస్తే.. మరణ ధ్రువీకరణ జారీ

**కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో ఘటన**

**ప్రశ్నించిన బాధితులపై దుర్భాషలాడిన సెక్షన్ అధికారి**

ఖమ్మం ఆగస్టు 7, అధికారుల నిర్లక్ష్యంగా బతికుండగానే డెత్ సర్టిఫికేట్ జారీ చేసిన ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. చేసిన తప్పును సదరు సెక్షన్ అధికారి సరిదిద్దుకోకపోగా తమనే దబాయించి మందలించాడని బాధితులువాపోయారు.బతికున్న కూతురుకు డేట్ సర్టిఫికెట్ ఇవ్వడంతో అవాక్కయ్యారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి ఉపేందర్, మమత దంపతులు తమ కూతురు మాదవిద్య జనన సర్టిఫికెట్ కోసం పుట్టిన ఆరునెలల తర్వాత దరఖాస్తు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు లేనందున తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కార్యదర్శి చెప్పారు. దీంతో బాలిక తల్లితండ్రులుగత ఏడాది డిసెంబరు 17న బాలిక జనన సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో చలానా కట్టారు. అప్పటినుంచి అవి జతపర్చిన ధృవీకరణ పత్రాలు సరిగా లేవంటూ కాలాయాపన చేశారు. అనంతరం ఆగస్టు నాలుగో తేదీన సర్టిపికెట్ చేతికందించారు. బాలిక తల్లి పరిశీలించగా బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ జారీచేసినట్లు గమనించింది. ఇదేంటని ప్రశ్నించడంతో వెంటనే లాక్కొన్న సెక్షన్ ఆఫీసర్ దానిని చింపివేశారు. డెత్ బదులు మరల బర్త్ సర్టిఫికెట్ బందించారు. కానీ అందులో ఎక్కడ డెలివరీ అయిన వివరాలు లేకపోవడంతో.. సర్ హాస్పిటల్ వివరాలు నమోదు చేయాలని అడగ్గా దుర్భాషలాడాడు. దీంతో వారు తహసీల్దారు ను కలిసేందుకు వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో ఇంటికి వెళ్లిపోయారు. ఉన్నతాదికారులు విచారణ జరిపించాలని కోరారు. తహసీల్దార్ రవికుమార్ ను వివరణ కోరగా తాను కార్యాలయానికి రాలేదని, కోర్టు పనిమీద హైదరాబాద్ వెళ్లానని తెలిపారు. బాలిక తల్లితండ్రులు ఫోన్లో విషయం తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. పొరపాటు జరిగితే సరి చేసి బర్త్ సర్టిఫికెట్ తిరిగి జారీ చేస్తామని తెలిపారు.

# నల్గొండ బ్రదర్స్ చెరోదారి...

నల్గొండ, ఆగస్టు 7, తనకు మంత్రి పదవి దక్కకపోవడంపై అసంతృప్తితో ఉన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అవకాశం దొరికినప్పుడల్లా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు, పార్టీ అధిష్ఠానంపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు. మరోవైపు ఆయన సోదరుడు, మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి అండగా నిలుస్తూ.. ఆయనకు మద్దతుగా మాట్లాడుతుండటం రాజకీయవర్గాల్లో కలకలం రేపుతోంది. ఆ క్రమంలో ఈ అన్నదమ్ములు వ్యవహారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్ శిష్యులుగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన కోమటిరెడ్డి సోదరులు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీలో ఫైర్ బ్రాండ్స్. రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న లీడర్స్. ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శిష్యులుగా రాజకీయాల్లోకి వచ్చి నల్లగొండ జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్నారు. గతంలో ఇద్దరు ఎం మాట్లాడిన ఎం చేసినా కలిసి కట్టుగా ముందుకు వెళ్ళే వారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదనే చర్చ జరుగుతుందట. అలా అని వారిద్దరి మధ్య గొడవలు కూడా ఏమి లేవని, ఇద్దరి అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయని వారి సన్నిహితులు అంటున్నారు. అధికారంలోకి రాక ముందు పీసీసీ చీఫ్‌లపై మాటల దాడి. తెలంగాణ ఏర్పాటు తర్వాత కోమటిరెడ్డి బ్రదర్స్ తమదైన శైలిలో రాజకీయం చేశారు. కాంగ్రెస్‌లో కొనసాగుతూనే తమతమ ఎజెండాలు నడిపించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు పీసీసీ చీఫ్‌లుగా వ్యవహరించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ,రేవంత్ రెడ్డిలని ఇద్దరు వ్యతిరేకించి మాటల దాడి చేసేవారు.. తర్వాత కాంగ్రెస్‌ను కాదనుకుని రాజగోపాల్‌రెడ్డి పార్టీని వదులుకుని బయటకు వెళ్లి తిరిగొచ్చారు. కానీ ఇప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా ఉంటే?మంత్రి పదవి రాని రాజగోపాల్ రెడ్డి వ్యతిరేకంగా ఉన్నారనే టాక్ కాంగ్రెస్‌లో నడుస్తోంది. సీఎం ఎవరనేది హైకమాండ్ నిర్ణయిస్తుందని రాజగోపాల్ ట్వీట్. పదేళ్లు తానే సీఎం గా ఉంటా రాసి పెట్టుకో కెసిఆర్ అంటూ పాలమూరు నుంచి సవాల్ విసిరిన రేవంత్ రెడ్డికి ఆ మరునాడే ట్వీట్ ద్వారా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ, ఎవరు సీఎం అనేది పార్టీలో నిర్ణయించి హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని ట్వీట్ చేశారు. రాజగోపాల్ రెడ్డి చేసిన ట్వీట్‌ను ఎవరూ పట్టించుకోనప్పటికి?ఆయన ట్వీట్ చేసిన మర్నాడే సోదరుడు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. సీఎం రేవంత్‌పై రాజ్‌గోపాల్‌రెడ్డి అసంతృప్తి రాగం వ్యక్తం చేస్తుంటే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి సీఎంకు మద్దతుగా నిలవడం హాట్ టాపిక్‌గా మారింది. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించాక సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. తెలంగాణకు మళ్లీ మీరే సీఎం కావాలని ఆకాంక్షించారు. మరోసారి మీరు సీఎం అయ్యేందుకు గణపతి పూజతోపాటు హోమం కూడా చేశానని తన మనోగతాన్ని సీఎంతో పంచుకున్నారు మంత్రి కోమటిరెడ్డి.

# విలీనం ప్రచారంతో విలవిల

అదిలాబాద్, ఆగస్టు 7, భారతీయ జనతా పార్టీ తన ప్రాభావాన్ని చాటుకునే ప్రయత్నంలో భాగంగా బీఆర్ఎస్ పై విలీనాస్త్రం సంధించింది. పార్టీలో అంతర్గత పోరు, కేసులతో సతమతమవుతూ క్రమక్రమంగా క్షీణిస్తున్న దశలో చేరికల పర్వానికి తెరలేపింది. దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాపై కన్నువేసింది. అక్కడ గతంలో క్రియాశీలకంగా వ్యవహరించి, కేసీఆర్ కు బలమైన మద్దతునిచ్చే నాయకత్వంను తమవైపుకు తిప్పుకునేందుకు వేసిన పాచిక పారింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిన ఎమ్మెల్యే లను చేర్చుకునేలా వేసిన ప్లాన్ విజయవంతమైంది. పార్టీ అధికారంలో ఉండగానే వీరిని బీజేపీ వైపు ఆకర్షించేందుకు చేసిన ప్రయత్నం చివరి క్షణంలో కేసీఆర్ గండికొట్టిన విషయం తెలిసిందే. కానీ ఆ ఎపిసోడ్ లో ఉన్న అప్పటి ఎమ్మెల్యేలందరూ ప్రస్తుతం మాజీలుగా బీజేపీ కి జై కొట్టడం ఆశ్చర్యానికి దారితీస్తోంది.దక్షిణ తెలంగాణ లోని జిల్లాల్లో గతంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన నాయకులు తమ నివాసాన్ని దాదాపు హైదరాబాద్ కు మార్చుకున్నారు. దీంతో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించలేక, వారు పట్టుకోల్పోయి గత ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. అయితే గత ఒకటిన్నర సంవత్సరాలుగా పార్టీలో అంతర్యుద్ధం, లుకలుకలతో పాటు, కవిత జైలుపాలు కావడం, పార్టీ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడం, వరుస కేసుల్లో పార్టీ పెద్ద నాయకులు విచారణలు ఎదుర్కోవడం అనే అంశాలతో పాటుపార్టీ బీజేపీ తో విలీనమౌతున్నది అనే ప్రచారం హోరెత్తింది.జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ముందు చూపు ప్రదర్శించాలనే ఆలోచన చేస్తున్న సమయంలో బీజేపీ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అధినాయకుడు కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చినా, వారిని కేసీఆర్ ఆపేందుకు ప్రయత్నం చేయలేదంటే పార్టీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

# ట్రబుల్ షూటర్ కోసం.. హైరానా

నెల్లూరు, ఆగస్టు 7, విజయసాయి రెడ్డి విషయంలో జగన్ ఎటూ తేల్చుకోలేకపోతున్నారా? వైసీపీలోకి రీఎంట్రీ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేకపోతున్నారా? అసలు వైసీపీ అధినేత మదిలో ఏముంది? సాయి రెడ్డి విషయంలో ఎలాంటి ఆలోచనతో ఉన్నారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాది నుంచి ఉన్నారు విజయసాయిరెడ్డి. అధినేత కష్టసుఖాల్లో సైతం పాలుపంచుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అహర్నిశలు శ్రమించారు. అటువంటి నేత ఇటీవల పార్టీకి దూరమయ్యారు. ఇంతవరకు ఏ పార్టీలో కూడా చేరలేదు. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అటు విజయసాయి రెడ్డికి, ఇటు జగన్మోహన్ రెడ్డికి మధ్య సన్నిహితంగా ఉన్న రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. అయితే విజయసాయిరెడ్డి పై కొంతమంది నేతల అభ్యంతరం ఉండడంతోనే జగన్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందన్న ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలో విజయసాయిరెడ్డి పాత్ర స్పష్టంగా ఉంది. సాయి రెడ్డి వైయస్సార్ కుటుంబ ఆడిటర్ గా ఉండేవారు. అలా జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. జగన్ తో పార్టీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. అవినీతి కేసుల్లో 16 నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు బీజం వేసింది విజయసాయిరెడ్డి అని అప్పట్లో టాక్ నడిచింది. అందుకు తగ్గట్టుగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారు విజయసాయిరెడ్డి. తొలిసారి పార్టీ అధికారంలోకి రాకపోయినా.. ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా.. ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి.. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కారణమయ్యారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తన హవాను చెలాయించారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఒక ప్రత్యేక పరిస్థితుల్లో బయటకు వెళ్లారు విజయసాయిరెడ్డి.అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. కూటమి ప్రభుత్వ ఉక్కు పాదం మోపుతోంది. జగన్ చుట్టూ ఉన్న నేతలంతా అరెస్టు అయ్యారు. రాష్ట్రంలో ఇతర పార్టీల నుంచి సహకారం లేదు. జాతీయ స్థాయిలో సైతం మద్దతు తెలిపేవారు కరువయ్యారు. జాతీయ పార్టీలతో లాబీయింగ్ చేసే నేత కూడా కనిపించకుండా పోయారు. విజయసాయిరెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి సన్నిహిత నేత ఆయనకు గుర్తు చేసినట్లు తెలుస్తోంది. పార్టీలోకి విజయసాయిరెడ్డిని తీసుకొస్తే మంచిదని ఆయన సలహా ఇచ్చినట్లు సమాచారం. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ విషయంపై ఏమీ మాట్లాడలేదని తెలుస్తోంది. అయితే ఏదైనా విషయాన్ని ముఖం మీద తేల్చేయడం జగన్ కు ఉన్న అలవాటు. దీంతో విజయసాయిరెడ్డి విషయంలో ఆలోచన చేస్తున్నట్లు అర్థమవుతోంది.అయితే విజయసాయిరెడ్డి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని చాలామంది నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాకినాడ సి పోర్టు కేసు విచారణకు హాజరైన ఆయన మాట్లాడిన తర్వాతే.. మద్యం కుంభకోణం కేసులో సిట్ చర్యలను వేగవంతం చేసింది. నేతల అరెస్టు ప్రారంభమైంది. కేవలం విజయసాయిరెడ్డి ఇచ్చిన సమాచారంతోనే ప్రత్యేక దర్యాప్తు బృందం పట్టు బిగించిందన్న అనుమానాలు ఉన్నాయి. అటువంటి నేతను ఎలా పార్టీలోకి తీసుకుంటారని చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డి విజయసాయిరెడ్డి విషయంలో ఎలా అడుగు ముందుకు వేయాలో తెలియడం లేదు. అందుకే తన నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మొత్తానికి అయితే పరిస్థితులు చూస్తుంటే విజయసాయిరెడ్డి వైసీపీలోకి రీఎంట్రీ ఖాయమని తెలుస్తోంది.

# ట్రంప్ విధానాలతో ప్రపంచ దేశాలు అల్లాడిపోతున్నాయి

ఒంగోలు,ఒంగోలు ఛాయ్ పే చర్చ కార్యక్రమం లో బీజేపీ చీఫ్ మాధవ్ మాట్లాడారు. కోవిడ్ సమయంలో వాణిజ్య రంగం సంక్షోభంలో ఉండడంతో పొగాకు పంటకు మంచి ధర లభించింది తద్వారా తదుపరి ఏడాదిలో పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన సమయం ఇది. ట్రంప్ విధానాలతో ప్రపంచ దేశాలు అల్లాడిపోతున్నాయి ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నాయి . ట్రంప్ విధిస్తున్న అడ్డదిడ్డమైన సుంకాలతో మన వాణిజ్య రంగం పైన తీవ్రమైన ప్రభావం పడుతుంది. రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో మెరుగైన పరిపాలన జరుగుతోంది ప్రజల సంక్షేమం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. కేంద్రం సహకారంతో ఏడాది రాష్ట్రానికి పదిలక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి వీటి ద్వారా సంపద సృష్టి జరుగుతుంది. లిక్కర్ స్కాంలో ఎంత పెద్ద తలకాయలు ఉన్నా చర్యలు తప్పవు. అరువు తెచ్చుకున్న జనాలతో జగన్ రాష్ట్రంలో పర్యటనలు చేస్తూ శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు కలిసి పోటీ చేస్తాయని అన్నారు.

# బరితెగిస్తున్న మద్యం మాఫియా

కాకినాడ, ఆగస్టు 7, అబ్కారీ శాఖ, మద్యం దుకాణదారుల మధ్య అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వార్ జరుగుతోంది. ఇది చివరకు జిల్లా అబ్కారీశాఖ కార్యాలయం ముందు నిరసనకు దిగేలా చేసింది. బాబోయ్ వీళ్ల లంచాలు దోపిడీని మేము తట్టుకోలేకపోతున్నాం. నెలకు లక్ష రూపాయలు తెచ్చి ఇవ్వాలంటే ఎక్కడ తేవాలంటూ బహిరంగ విమర్శలకు మద్యం షాపు యజమానులు దిగారు. ఏకంగా దుకాణాలు బంద్ చేసి ఆపై షాపుల తాళాలు పట్టుకొచ్చి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అప్పగించి నిరసనకు దిగడం పెద్ద హైడ్రామాను తలపించింది.ఇదిలా ఉ




ంటే మద్యం షాపుల పరిధిలో అనధికార బెల్ట్‌షాపులను విచ్చలవిడిగా నడుపుతున్నరని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతుంటే చూస్తూ కూర్చోవాలా అన్నది ఎక్సైజ్‌శాఖ అధికారుల వాదన. మొత్తం మీద అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో మాత్రం వీరి మధ్య యుద్ధం మామూలుగా జరగడం లేదని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు.మద్యం దుకాణదారులమైన తమ నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారంటూ మద్యం దుకాణదారులు తమ షాపులకు తాళాలు వేసి జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద? ధర్నాకు దిగారు. లక్షల రూపాయలు వెచ్చించి మద్యం షాపులు దక్కించుకున్న తమను ఎక్సైజ్ శాఖ అధికారులు తరచూ వేధింపులకు గురి చేస్తున్నారంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని వైన్ షాపు నిర్వహకులు సోమవారం ఆందోళన చేపట్టారు. షాపులకు తాళాలు వేసి అమలాపురంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్దకు చేరుకుని తాళాలు ఎక్సైజ్ ఆఫీసులో ఇచ్చేసిన మద్యం షాపుల నిర్వాహకులు తమ నిరసన వ్యక్తం చేశారు.ఎక్సైజ్ అధికారుల వేధింపులు భరించలేకపోతున్నామని ప్రతి నెల షాపునకు రూ. లక్ష ఇవ్వాలని ఎక్స్జైజ్ అధికారుల డిమాండు చేస్తున్నారంటూ ఆరోపించారుప్రతినెల ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు ఇవ్వకపోతే ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మద్యం వ్యాపారాలు వాపోయారు. తరచూ తమపై ఎక్స్‌సైజ్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్యాలయం అందోళన చేపట్టారు. షాపుల వద్ద మద్యాన్ని కొనుగోలు చేసే వారిని సైతం అరెస్టులు చేసి షాపులపై కేసులు కడుతున్నారని, ఇలాగైతే షాపులు మేము నడపలేమని ఎక్సైజ్ సిఐ కు తాళాలు అప్పగించి షాప్ యజమానులు తమ నిరసన తెలిపారుమద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా అనధికార బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని, ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా లిక్కర్ విక్రయాలు జరుగుతున్నాయని, మా దాడుల్లో దొరికిన పలువురిపై కేసులు నమోదు చేశామని చెబుతున్నారు. అయితే ఈ దాడుల నేపథ్యంలోనే మద్యం దుకాణదారులు తమపై కక్షకట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నరని మండిపడుతున్నారు. మద్యం దుకాణదారుల నుంచి తాము లక్షల రూపాయలు వసూళ్ల చేస్తున్నారని కొందరు మద్యం దుకాణదారులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని చెప్పుకొస్తున్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం షాపు నిర్వహకులమైన తమ నుంచి భారీ ఎత్తులో మామూళ్లు వసూళ్లకు అధికారులు పాల్పడుతున్న?రని మద్యం షాపుల నిర్వాహకులు మండిపడుతున్నారు. మేమంతా సిండికేట్‌గా ఏర్పడి లక్షల రూపాయలు పోగేసి అధికారులుకు ఇవ్వాలట.. ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా అమ్ముకున్నా మాట్లాడరట అని చెప్పు కొస్తున్నారని మద్యం షాపు నిర్వాహకులు చెబుతున్నారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరణ కోరగా ఇది నిరాధారమైన ఆరోపణలని కొట్టి పడేశారు.. మద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా బెల్టషాపులను నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మాత్రమే తాము దాడులు చేశామని ఆయన చెప్పారు.

# విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే

విజయనగరం, ఆగస్టు 7,కేంద్రం ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. కీలక ప్రాజెక్టులను మంజూరు చేస్తోంది. ముఖ్యంగా రైల్వే తో పాటు జాతీయ రహదారులకు సంబంధించిన ప్రాజెక్టులను ఏపీకి కేటాయిస్తోంది కేంద్రం. భవిష్యత్తులో అమెరికా తరహాలో ఏపీ రోడ్లు ఉంటాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ 2022 నవంబరులో ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొత్తం 464 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారిని 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు పొడిగించారు. అయితే తాజా పరిస్థితుల దృష్ట్యా వచ్చే ఏడాదికి ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ నిర్ణయించినట్లు తెలుస్తోంది.మూడేళ్ల కిందట ఈ హైవే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ప్యాకేజీ 4 కింద విజయనగరం జిల్లా కంటకాపల్లి, విశాఖ జిల్లా సబ్బవరం మధ్య 19.562 కిలోమీటర్ల పొడవునా పనులు జరుగుతున్నాయి. అయితే ఓ రెండు కిలోమీటర్లు మినహా రోడ్డు పనులు తుది దశకు వచ్చాయి. రూ.638 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ప్యాకేజీ పనులు జరుగుతున్నాయి. మరోవైపు ఉత్తరావల్లి కంటకాపల్లి మధ్య రెండు కిలోమీటర్ల హైవే పనులు ఇప్పటివరకు మొదలు పెట్టలేదు. అయితే ఇక్కడ పరిహారం సమస్య ఉంది. నిర్వాసితులు కోర్టుకు వెళ్లారు. కోర్టు పరిధిలో ఉండడం వల్లే ఇక్కడ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఇంకోవైపు విశాఖ అరకు నేషనల్ హైవే పక్కన గాంధీనగర్ దగ్గర లింక్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. అలాగే కొత్తవలస కిరుండాల్ రైల్వే లైన్ పై ఫ్లై ఓవర్ నిర్మాణం కూడా జరుగుతోంది.ఇదే మార్గంలో గులివిందాడ, కొండ డాబాలు ప్రాంతంలో నేషనల్ హైవే పనులు నిలిచిపోయాయి. అక్కడ టోల్ ప్లాజా నిర్మాణం వల్ల పనులకు ఆటంకం కలిగింది. సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కూడా ఆగిపోయింది. అయితే విద్యుత్ లైన్ల మార్పు, భూ సేకరణ సమస్యల వల్ల ఆగినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించి పనులు మొదలు పెడతామని అధికారులు చెబుతున్నారు. గులివిందాడ దగ్గర్లో 400 కె.వి విద్యుత్ లైన్ మార్చాల్సి ఉండగా.. దీనికి అనుమతులు రావడంతో త్వరలో పనులు మొదలు పెడతామంటున్నారు అధికారులు. బ్రిడ్జి కోసం హైవేకు ఇరువైపులా స్తంభాలు వేశారు. అయితే అక్కడ 400 కే.వి విద్యుత్ లైన్ ను మార్చాల్సి ఉంది.విశాఖ నుంచి రాయపూర్ వరకు నిర్మిస్తున్న ఈ రహదారి.. మధ్యలో విజయనగరం, పార్వతీపురం మన్యం మీదుగా వెళుతుంది. మధ్యలో ఒడిస్సా కూడా ఉంటుంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే ఒడిస్సా తో పాటు చత్తీస్గఢ్ వెళ్లేందుకు ప్రయాణించే సమయం తగ్గనుంది. 12 గంటల్లో కాకుండా ఆరు గంటల్లోనే వెళ్లొచ్చు. విశాఖ నుంచి పారిశ్రామిక ఉత్పత్తులు, వనరులు తరలించేందుకు ఎంతగానో దోహదపడనుంది.



# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

విజయవాడ, ఆగస్టు 7, మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు.ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం చంద్రబాబు సచివాలయంలో అబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు.మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది.కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు.గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామన్నారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు వివరించారు.

# పెరుగుతున్న దూరం...

గుంటూరు, ఆగస్టు 7, ఏపీలో అధికారం పోయిన తర్వాత బీజేపీకి దగ్గరయ్యేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు మాజీ సీఎం జగన్. బెంగుళూరు వేదికగా అక్కడి నేతల ద్వారా తనవంతు ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో బీజేపీ నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదు. దీంతో జగన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. దాని ద్వారా బల ప్రదర్శన చేశారు. జగన్‌కు మద్దతుగా ఉండే ఏపీలో కొందరు బీజేపీ నేతలు హైకమాండ్‌కి దృష్టికి పంపించినట్టు సమాచారం. ఎన్నికల్లో ఓడినా, మాజీ సీఎంకు ప్రజల్లో ఆదరణ ఉందన్నది అందులోని సారాంశం. ఈ విషయం లో కమలనాధుల నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చేయో తెలీదు. మంత్రి సత్యకుమార్ ఎదురుదాడి చూసి షాకయ్యారు వైసీపీ నేతలు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలకు కౌంటరిస్తున్నారు టీడీపీ-జనసేన నేతలు. కానీ బీజేపీ నుంచి ఎలాంటి కౌంటర్లు పడలేదు. హైకమాండ్ సంకేతాలు ఏమో తెలీదుగానీ మంత్రి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్య కుంభకోణం సూత్రధారి జగన్ అరెస్టు కానున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కూటమి ఏడాది పాలనపై చర్చకు సిద్ధమేనంటూ ఎటాకింగ్ మొదలుపెట్టారు. ఉన్నట్లుండి మంత్రి సత్యకుమార్ కామెంట్స్‌పై వైసీపీలో అప్పుడే చర్చ మొదలైంది. మంత్రి మాటల వెనుక బీజేపీ హైకమాండ్ ఉండవచ్చని అంటున్నారు. అందువల్లే నేరుగా లిక్కర్ స్కామ్‌లో జగన్ అరెస్టు కావడం ఖాయమని ఓపెన్‌గా చెప్పారని అంటున్నారు. మంత్రి సత్యకుమార్ గురించి చెప్పనక్కర్లేదు. హోంమంత్రి అమిత్ షాకు సత్యకుమార్ నమ్మినబంటుగా చెబుతారు ఆ పార్టీ నేతలు. సమయం, సందర్భం వచ్చినప్పుడు ఆఫ్ ద రికార్డులో చెబుతుంటారు. అందువల్లే మొన్నటి ఎన్నికల్లో ఆయన ధర్మవరం నుంచి గెలవడం, ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి కావడం చకచకా జరిగిపోయిందని అంటున్నారు. దీనికితోడు లిక్కర్ కేసు వ్యవహారం వైసీపీని కకావికలం చేసింది. దాని మూలాలు ఏకంగా అధినేత మెడకు చుట్టుకున్నాయి. జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన బీజేపీ పెద్దలు మంత్రి సత్యకుమార్ ద్వారా ఎదురుదాడికి దిగేలా చేశాయని అనుకుంటున్నారు వైసీపీ నేతలు. ఈ లెక్కన వైసీపీకి కమలం నుంచి కష్టాలు తప్పవని అంటున్నారు. రోజుల్లో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.

# 14 శాతం విజయం

విజయవాడ, ఆగస్టు 7, సంపద సృష్టించి వాటితో పథకాలు, అభివృద్ధి పనులు చేస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. తొలి ఏడాదిలో ఈ విషయంలో 14 శాతం విజయాన్ని సాధించారు. జీఎస్టీని వసూళ్లలో 14 శాతం వృద్ధి కనిపించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాల పాటు ఓ రకమైన నీరసం కనిపించింది. ప్రజలకు ఉపాధి ఉండేది కాదు. ఇసుక కొరతతో నిర్మాణాలు ఉండేవి కావు. ప్రభుత్వ పనులు లేకపోవడం, ఆర్థిక వ్యవహారాలు సాగకపోవడంతో వ్యవస్థ అంతా నీరసంగా ఉండేది. ఎవరిలోనూ ఉత్సాహం ఉండేది కాదు. చిరు వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకూ అంతా ఉస్సూరుమంటూ ఉండేవారు. అక్రమ మద్యం వ్యాపారులు, ఇసుక స్మగ్లింగ్ చేసే బిజినెస్ మాత్రమే సాగేవి. వాటిని వైసీపీ నేతలు చూసుకునేవారు. కానీ వైసీపీని పాతాళంలోకి నెట్టేసిన ఏడాదికే ఏపీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎక్కడ చూసినా పనులు జరుగుతున్నాయి. ప్రజలకు ఉపాధి పెరిగింది. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వృద్ధి పెద్ద రాష్ట్రాల్లో అత్యధికంగా ఉంది. గత ఏడాది జూలైతో పోలిస్తే ఈ ఏడాది జూలైలో జీఎస్టీ వసూళ్లు 14శాతం పెరిగినట్లుగా తాజాగా లెక్కలు వచ్చాయి. మంత్రి నారా లోకేష్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించారు. పెద్ద రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ముందు ఉంది. జీఎస్టీని పెరుగుదల .. అంటే.. ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీల్లో భారీగా పెరుగుదల ఉండటమే. ఇవి ఎంత ఎక్కువగా ఉంటే ప్రజలకు అంత ఎక్కువగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వారికీ ఉపాధి అందుతుంది.ప్రభుత్వం తరపున అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టే నిధుల్లో 30 శాతం వరకూ పన్నుల రూపంలో ప్రభుత్వానికే వస్తాయి. అందుకే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రభుత్వాలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రస్తుతం అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిధుల సమీకరణకు .. ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా నిధులు సేకరించి పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో, నగరాల్లో చిన్న చిన్న సందుల్లోనూ సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఇలాంటి పనుల వల్ల ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది..ఏపీలో వ్యాపారవర్గాలకూ హుషారు వచ్చింది. గతంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో..ఐదు వేలో.. పదివేలో అకౌంట్లలో వేసినప్పుడు ఆ డబ్బులతో మాత్రమే ప్రజలు కొనుగోళ్లు చేసేవారు. ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండేవి. అయితే ఇప్పుడు అన్ని చోట్లా వ్యాపార వ్యవహారాలు పెరుగుతున్నాయి. రైతులకు ప్రభుత్వం తరపున మద్దతు లభిస్తోంది. మొత్తంగా ఏపీ ఇప్పుడు కాస్త తేరుకుంటోంది. గతంలోలా హుషారుగా పరుగెత్తేందుకు శక్తిని కూడదీసుకుంటోంది. మూడేళ్లలో ఎవరూ ఊహించనంత అభివృద్ధిని చేసి చూపించాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. సంపద సృష్టి అంటే.. ప్రభుత్వ ఆదాయం పెంచడమే కాదు.. ప్రజల ఉపాధిని పెంచడం కూడా.

## రెండు రోడ్డు ప్రమాదాలు..ఏడుగురికి గాయలు

ఏలూరు,లారీని వెనుక నుండి కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలయ్యాయి ఈ ఘటన గురువారం తెల్లవారుజామున ఏలూరు జాతీయ రహదారిలో తాళ్ళముడి సమీపంలో చోటుచేసుకుంది. విజయవాడ నుండి ఏలూరు వస్తున్న లారీని వెనుకగా వచ్చిన ఈ కారు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది క్షతగాత్రులను హైవే సిబ్బంది అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో కారును తొలగించారుమరో ఘటనలె లారీని వెనుక నుండి తులసి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఘటనలో బస్సు డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాడు పోలసానిపల్లి వంతెనపై ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ఉన్నారు. వారికి ఎటువంటి గాయాలు కాలేదు. హైవే సిబ్బంది క్షతగాత్రుడిని అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారం తింటున్నారా? మీ ఆరోగ్యాన్ని దేవుడు కూడా కాపాడలేడు!



చెడు కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు చాలామందికి అతి పెద్ద సమస్యగా మారింది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి .ముఖ్యంగా గుండెపోటు, చెడు కొలెస్ట్రాల్ సమస్యతోనే వస్తుంది. మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఒత్తిడితో కూడుకున్న జీవితం వెరసి లెక్కకు మిక్కిలి చెడు కొలెస్ట్రాల్ తో బాధపడుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఆహారం ప్రస్తుతం మనం చాలా హానికరమైన పరిస్థితుల మధ్య బ్రతుకుతున్నాం. ప్రతి దానికి మనం ప్లాస్టిక్ ను ఎక్కువగా వినియోగించడం మన ఆరోగ్యానికి, మన మనుగడకే ముప్పు తెస్తుంది. ప్లాస్టిక్ టీ కప్పులు, సంచులు, డబ్బాలు, టిఫిన్ బాక్సులు ఇలా ఒకటేమిటి, ఎక్కడ చూసినా మనం ప్లాస్టిక్ నే ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. అంతేకాదు బయట హోటల్స్ లో ఫుడ్ ఆర్డర్ పెట్టుకున్న ప్లాస్టిక్ డబ్బాలలో వారు వేడివేడి ఆహారాన్ని పంపిస్తున్నారు. ప్లాస్టిక్ కంటైనర్లో పెట్టిన ఆహారంతో పేగులు డ్యామేజ్ స్కూల్స్, కళాశాలలకు వెళ్లే చిన్నారులకు కూడా ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని పెట్టి పంపిస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్లాస్టిక్ కంటైనర్లలో పెట్టిన వేడివేడి ఆహారాన్ని తినడం ఎంత మాత్రం మంచిది కాదని పరిశోధకులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఉండే మైక్రో ప్లాస్టిక్ వేడివేడి ఆహారాన్ని అందులో వేసినప్పుడు ఆహారంలోకి చేరి మన ప్రేగులలోకి వెళుతుందని ఇది మన ప్రేగులలో సున్నితమైన పైపొరను డామేజ్ చేస్తుందని చెబుతున్నారు. గుండె జబ్బుల రిస్క్ ప్లాస్టిక్ కంటైనర్లలో తినడం కారణంగా కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ రిస్క్ కూడా అధికంగా ఉంటుందని చాలా మంది పరిశోధకులు వెల్లడించారు. ప్లాస్టిక్ కంటైనర్లలో ఫుడ్ తినడం కారణంగా రక్తప్రసరణ దెబ్బతింటుందని, ఫలితంగా గుండెజబ్బుల ప్రమాదం పెరుగుతుందని కూడా హెచ్చరిస్తున్నారు. ఎవరైతే గుండెజబ్బులతో బాధపడతారో వారు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా ఆపేయాలని కూడా చెబుతున్నారు. క్యాన్సర్ రిస్క్ ప్లాస్టిక్ బాక్స్ లో ఉండే మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి వెళితే క్యాన్సర్ వంటి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో తినే కంటే స్టెయిన్లెస్ స్టీల్ కంటైనర్లు ఆహారం పెట్టుకోవడానికి, తినడానికి చాలా మంచిదని చెబుతున్నారు. గ్లాస్ కంటైనర్లు వినియోగించినా మంచిదేనని చెబుతున్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కంటే కాపర్, స్టీల్ వాటర్ బాటిల్స్ వాడడం మంచిదని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా ఉండే టిఫిన్ బాక్స్ లను, కంటైనర్లను ఆహారాన్ని పెట్టుకోవడానికి తినడానికి వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# ఆహారంలో దీనిని చేర్చుకుంటే రోగాలు పరార్!

చాలామంది రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటారు. నొప్పులు, వాపులు, జీర్ణ సమస్యలు ఇలా రకరకాల సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఒక మంచి అద్భుతమైన పదార్థం . మీ ఆరోగ్యాన్ని పెంచడానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక ఆ పదార్థం ఏమిటి? దానిని ఎలా ఉపయోగించాలి? ప్రస్తుతం తెలుసుకుందాం. ఆహారంలో ఇంగువతో బోలెడు లాభాలు అనారోగ్యంతో బాధపడేవారు ఆహారంలో కొంచెం ఇంగువను చేర్చుకుంటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇంగువ ఆహారం రుచిని బాగా పెంచుతుంది. శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఇంగువ అనేక అద్భుత గుణాలున్న ఆయుర్వేద మొక్క నుండి తయారు చేస్తారు. ఫెరులా అని పిలిచే మొక్క కాండం, వేర్ల నుంచి వచ్చే రసంతో ఇంగువను తయారు చేస్తారు. ఇంగువతో నొప్పులు, వాపులు మాయం ఇంగువ పేగు కండరాలను బలోపేతం చేయడంలోనూ, గ్యాస్ సమస్యలను, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలోనూ ఎంతో బాగా పనిచేస్తుంది, నొప్పులు, వాపులు వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇంగువ ఎంతో కీలక భూమిక పోషిస్తుంది. ఇంగువలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల శరీరకణాలకు కలిగే నష్టం నుండి మనలను కాపాడతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం సాంప్రదాయ వైద్యంలో ఇంగువను ఆస్తమా, బ్రాంకైటిస్, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. శ్వాసకోశ సమస్యలను తగ్గించటానికి ఇంగువ ఎంతగానో దోహదం చేస్తుంది. ఆహారంలో ఇంగువ తీసుకోవడం మాత్రమే కాదు, గోరువెచ్చని నీటితో కూడా ఇంగువను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రతిరోజు మనం ఇంగువను తీసుకుంటే అది మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇంగువతో ఇన్ఫెక్షన్లు దూరం ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే అసౌకర్యాలను పరిష్కరించడంలో ఇంగువ ఎంతో బాగా పనిచేస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ స్పాస్మోడిక్ లక్షణాలు మన గర్భాశయ కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం లభిస్తుంది.



# శృంగార సామర్థ్యం పెంచి, మూడొందల రోగాలను తగ్గించే ఆకు ఇదే.. వదిలిపెట్టొద్దు!


ప్రకృతిలో మనకు నిత్యం కనిపించే అనేక చెట్లు మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అలా ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో ముఖ్యంగా మునగాకును గురించి తప్పక చెప్పుకోవాలి. మన ఆరోగ్యాన్ని బాగుచేసే సూపర్ గుణాలు మునగాకులో పుష్కలంగా ఉన్నాయి అంటే నమ్మి తీరాలి. మునగాకులో జబ్బులు తగ్గించే గొప్ప గుణాలు మునగాకులో 300 జబ్బులు నయం చేసే గొప్ప లక్షణాలు ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు. అంత గొప్ప గుణాలున్న మునగాకును చాలామంది ఆహారంలో భాగంగా చేర్చుకుంటున్నారు. మునగాకు గొప్పతనం తెలిసిన వారెవరు దానిని చాలా ముఖ్యమైన ఆహారంగా చూస్తారు. మునగాకు తో పచ్చడి, పప్పు ఇలా రకరకాలుగా మనం తినే ఆహారంలో చేర్చుకోవచ్చు. మునగాకును మన ఆహారంలో భాగంగా చేసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.! మునగాకులో పుష్కలంగా పోషకాలు మునగాకులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. మునగాకులో చాలా ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్ మన శరీరానికి కావలసిన ఖనిజలవణాలు ఉంటాయి. అలాగే పొటాషియం, కాల్షియం, ఐరన్, ప్రోటీన్, అమైనోయాసిడ్లు కూడా మునగాకులో ఉంటాయి. మునగాకులో అత్యధిక పోషకాలతో పాటు ఔషధ గుణాలు బాగా ఉండటంతో ఇది అద్భుతమైన మెడిసిన్ లాగా పని చేస్తుందని చెప్పొచ్చు. మునగాకుతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు మునగాకు అనేక రోగాలను నయం చేయడంలోనూ,మన శరీరంలో కండరాలకు శక్తిని ఇవ్వడంలోనూ బ్రహ్మాండంగా పనిచేస్తుంది. మన రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని రోగాల నుండి కాపాడుతుంది. రక్తపోటును మునగాకు గణనీయంగా తగ్గిస్తుంది. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లు, అద్భుత గుణాల వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. మన శరీరంలో ఉన్న చెడు కొవ్వును కూడా బాగా మునగాకు తగ్గిస్తుంది. మునగాకుకు రక్త నాళాలలో పేరుకుపోయిన కొవ్వును సైతం కరిగించే సామర్థ్యం ఉంది. డయాబెటిస్ కంట్రోల్.. నొప్పులు, వాపులకు చెక్ మునగాకుతో రక్తంలో చక్కెరను తగ్గించవచ్చు. డయాబెటిస్ ను అదుపులోకి తీసుకురావడంలో మునగాకు చాలా బాగా పని చేస్తుంది. మునగాకు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. మునగాకు నొప్పులు, వాపులు, గాయాలను తగ్గిస్తుంది. మునగాకు మన మెదడులోని ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యానికి కారణమవుతుంది. కంటి చూపు మందగించిన వారిలోనూ మునగాకు కంటి చూపుని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందికిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి.. మిస్ చేశారో మీ జీవితం ముగిసినట్లే!" మునగాకుతో శృంగార సామర్థ్యం పెంపు మునగాకు మగవారిలో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. వారానికి కనీసం రెండుసార్లు ఏదో ఒక రూపంలో మునగాకును తీసుకుంటే ఆరోగ్యానికి తిరుగుండదని చెప్తారు. ఎన్నో గొప్ప పోషకాలు, గొప్ప ఆరోగ్య గుణాలు ఉన్న మునగాకును ఆహారంలో భాగం చేసుకోండి. సంతోషంగా జీవించండి.



# మూత్రంలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే అలెర్ట్!

మూత్ర విసర్జన ప్రతి మనిషికి చాలా ముఖ్యమైనది. మూత్రం రావడం, మూత్రం యొక్క పరిమాణం, దాని స్వభావం, మూత్రం యొక్క రంగు బట్టి మూత్ర విసర్జనను కొన్ని రకాలుగా వర్గీకరించారు. మూత్రం లక్షణాలను బట్టి మూత్ర విసర్జన సమస్యలను కూడా గుర్తించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. అతి మూత్ర విసర్జన సమస్య చాలామందికి మూత్రం ఎక్కువగా వస్తూ ఉంటుంది. ఇలా మూత్రం ఎక్కువగా రావడాన్ని పాలీ యూరియా అంటారు. మూత్రం అతిగా రావడం, పదేపదే ముత్రానికి వెళ్లాల్సి రావడం, మూత్రం పరిమాణం కూడా ఎక్కువగా ఉండటం వంటి లక్షణాలను పాలి యూరియా అంటారు. ఈ సమస్య ఎక్కువగా ఉన్నవారు డయాబెటిస్ బాధితులుగా మారతారు.! తక్కువ మూత్ర విసర్జన సమస్య మూత్రం తక్కువగా రావడాన్ని అనురియా అని చెబుతారు. అంటే ఒక మనిషి శరీరంలో ఒక రోజు తయారు కావలసిన మూత్రం కంటే తక్కువ మూత్రం తయారు అయితే ఆ పరిస్థితిని అనురియా అంటారు. అయితే మూత్రం తక్కువ రావడం శరీరం యొక్క డీహైడ్రేషన్ ను సూచిస్తుంది. ఇది కూడా అనారోగ్య సమస్య గానే పరిగణించాలి. మూత్రంలో అల్బుమిన్ అనే ప్రోటీన్ పోవటం శరీరంలోని వ్యర్థ పదార్థాలు పోవాలంటే ప్రతిరోజు మన శరీరంలో 300 నుండి 500 మిల్లీమీటర్ల మూత్రం తయారు కావాలి. అంతకంటే తగ్గితే దానిని అనురియాగా పరిగణించాలి. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. మూత్రంలో అల్బుమిన్ అనే ప్రోటీన్ పదార్థం పోవడాన్ని అల్బుమినూరియా అంటారు. ఈ సమస్య నెఫ్రైటిస్, డయాబెటిస్, నెఫ్రోటిక్ సిండ్రోమ్, కొంతమందికి కాన్పుకు ముందు వచ్చే గుర్రపు వాతం వంటి సమస్యలతో వస్తుంది. 5 5 మూత్రంలో గ్లూకోజ్, రక్తం పోతే మనిషి శరీరంలో రక్తంలో ఎక్కువ గ్లూకోజ్ ఉంటే మూత్రంలో కూడా గ్లూకోజ్ పోయే పరిస్థితిని గ్లైకోసూరియా అంటారు. ఇక మూత్రంలో రక్తం పోయే పరిస్థితి ఉంటే దానిని హేమచురియా అంటారు. మూత్రపిండంలో రాళ్లు ఉంటే, మూత్రనాళాలకు గాయాలు అయితే లేదా ఏదైనా ఇన్ఫెక్షన్లు వస్తే ఈ సమస్య వస్తుంది. ఇక పుట్టుకతోనే మూత్రపిండాలు జబ్బుల వల్ల, మూత్రపిండాల క్యాన్సర్, ప్రోస్టేట్ సమస్యలు, చికిత్సల కారణంగా కూడా హెమచురియా వస్తుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?" మూత్రంలో చీము, అనేక మూత్ర సమస్యలు మూత్రంలో చీము పోయే పరిస్థితిని పయూరియా అంటారు. ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు నడుం నొప్పి, మూత్రం పోసే సమయంలో విపరీతమైన నొప్పి వస్తాయి. ఇది మాత్రమే కాకుండా మూత్రం రంగును బట్టి దాని కల్చర్ ను బట్టి, మూత్రం యొక్క సెన్సిటివిటీని బట్టి మూత్ర సమస్యలను నిర్ధారిస్తారు . ఇక ఇటువంటి అనేక మూత్ర సమస్యలకు నిర్దిష్ట కారణాలను గుర్తించి తదనుగుణంగా చికిత్స చేయాల్సి ఉంటుంది.






# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్


## వార్-2 ప్రచారంలో హృతిక్ రోషన్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అద్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్ట్‌లు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.




# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు




'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం.ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.

# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్




సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తేరకెక్కుతున్న ఈ సినిమా లో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, రఘూనీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు- అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.






# సైయారా విజయం అద్భుతం: మోహిత్ సూరి

ప్రేక్షకులు ఎలాంటి సినిమాలకు ఎలా రియాక్ట్ అవుతున్నారో చెప్పడం కష్టతరంగా మారింది. వంద కోట్ల బడ్జెట్‌తో వచ్చిన సినిమాలను కనీసం పటించుకోవడంలేదు.. ఊహించని విధంగా చిన్న సినిమాలను మాత్రం ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇందుకు నిదర్శనం 'సైయారా'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. దీంతో ఈ చిత్ర దర్శకుడు మోహిత్ సూరి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నా 17ఏళ్ల వయస్సులో మొదటిసారి సెట్‌లో అడుగుపెట్టాను. అలా ఐదేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి 22 ఏళ్లకు దర్శకత్వం ప్రారంభించాను. ఇప్పుడు నా వయసు 44 ఏళ్లు. సగం జీవితం సినిమా సెట్‌లలోనే గడిచిపోయింది. అదేంటో తెలీదు కానీ ఆ వాతావరణంలో నేను నాకు నచ్చినట్లు- ఉండగలను. సామాజిక




కార్యక్రమాల్లో, ఈవెంట్‌లలో నేను మాములుగా ఉండాలని ప్రయత్నించినా ఇబ్బందిగానే ఉంటుంది. అలాంటి ప్రదేశాల్లో కేవలం దర్శకుడిగా మాత్రమే ఉంటాను. సెట్‌లో మాత్రం అలా కాదు నాకు అక్కడ ఉన్నంత సౌకర్యంగా మరెక్కడా ఉండలేను. జీవితమంతా ఇలానే గడిచిపోవాలని కోరుకుంటున్నాను. నిజజీవితంలో కంటే సెట్‌లోనే స్నేహితులను దక్కించుకున్నాను అని మోహిత్ సూరి తెలిపారు.

## శ్రీ మఠంలో రాంపురం రెడ్డి సోదరుల

### శ్రీ మఠం లో రెడ్డి సోదరులు విశేష,ప్రత్యేక పూజలు.



మంత్రాలయం(విజయసారథి):ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి వేర్వేరు సమయాల్లో మంత్రాలయం శ్రీ మఠం కు వచ్చారు. వీరు శ్రీ మఠం కారిడార్కు చేరుకోగానే పీఆర్వో ఐపి నరసింహమూర్తి, శ్రీ మఠం సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు.వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పుష్కరిణి ని పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి తో కలిసి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పరిశీలించి తెపోత్సవంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో అప్రమేయ ఆచార్, క్రిష్ణా స్వామి, ద్వారపాలకులు ప్రకాష్ స్వామి, పవన్ స్వామి, అనంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

### తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు



మంత్రాలయం(విజయసారథి):తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చివరిరోజు ముగింపు కార్యక్రమం సిడిపివో రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో రమాదేవి ,ఎంపీడీఓ నూర్జహాన్ హాజరయ్యారు. తల్లిపాలు బిడ్డకు అమృతం బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, ఈ పాలల్లో కొలెస్ట్రాం అధికంగా ఉంటుందని,ఈ పాలను పట్టించడం వల్ల పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సిడిపివో రాజేశ్వరి అన్నారు.బిడ్డకు తల్లిపాలు పట్టడం వలన బిడ్డ కే కాకుండా తల్లికి కూడా ప్రయోజనమే అని రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని ఎంపీడీవో నూర్జహాన్ అన్నారు.బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డ కే కాదు తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా రక్షణ లభిస్తుందిని ఎమ్మార్వో రమాదేవి అన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్లు సుమిత్రమ్మ ,విజయ కుమారి ,భాగ్యలక్ష్మి భాయి ,వీర గోవిందమ్మ అఖిల, కాత్యాయని మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి

### రంగరాయరరెసిడెన్సీ ప్రారంభోత్సవం లో పాల్గొన్న రాంపురం రెడ్డి సోదరులు

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా సత్యనారాయణ రెడ్డి, ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రంగరాయరరెసిడెన్సీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, భాస్కర్,రాము, వీరారెడ్డి, రాఘవేంద్ర, ఏటీఎం భీమేష్, చెట్నేహాళ్ళి మల్లికార్జున,చిన్న వీరేష్ ఆధ్వర్యంలో మేళా తాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. ముందుగా దేవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం పెద్దాయన టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి గారికి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారికి శాలువ కప్పి, పూలమాలలు వేసి శ్రీశైలం మల్లికార్జున స్వామి శేష వస్త్రం కప్పి స్వామి వారి మెమొంటో అందజేసి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాణిక్కం ఠాగూర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగమధు యాదవ్



ఢిల్లీ/కర్నూలు(విజయసారథి):అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ తమిళనాడు పార్లమెంట్ సభ్యులు మాణిక్యం ఠాగూర్ ని గురువారం దేశ రాజధాని ఢిల్లీలో తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించిన యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగమధు యాదవ్ యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేసి, దేశంలో ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య యువత ప్రజా సమస్యల పరిష్కారానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించాలని సూచించారు.

## ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

### ఎమ్ఈఒ-I మొయినుద్దీన్ ను విధులు నుంచి తొలగించాలి

### విద్యార్థి సంఘం నాయకులు రఘు, ఆఫ్రిది, కృష్ణ,థామస్ డిమాండ్

### ఆ పాఠశాలలను సందర్శించి విచారణ చేసిన డిప్యూటీ డిఈఒ



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండలం లో ఉన్న ప్రైవేట్ పాఠశాలాలు యొక్క గుర్తింపు రద్దు చేసి ఆ స్కూల్స్ కీ వత్తాసు పలుకుతున్న ఎమ్ఈఒ -1 మొయినుద్దీన్ ని విధులు నుంచి తొలగించాలి అని డిప్యూటీ డిఈఒకి విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోటు పుస్తకాలు బ్యాగులపై పాఠశాల యొక్క పేరు మరియు స్కూల్ యాజమాన్యం ఫోటో మరియు వివరాలు ముద్రించి అమ్ముతున్నారు, అలాగే బాగ్స్, యూనిఫామ్, ఇతర ఆక్టివిటీస్ అంటూ విద్యార్థుల తల్లితండ్రులు నుంచి వేలకు వేలు వసూలు చేసుకుంటున్నారు అని అన్నారు. స్కూల్ లో కొన్ని తరగతులలో రేకులు షెడ్లకు పిఒపి చేసినందుకు అవి వర్షానికి చిలిపోవడం జరిగింది అని పెచ్చులు ఊడిపోయి పిల్లలు మీద పడే ప్రమాదం ఉంది అని వారు అన్నారు.జీనియస్ గ్లోబల్ స్కూల్ లో కూడా బుక్స్, యూనిఫామ్,బెల్ట్స్, టైస్ అధిక మొత్తం లో అమ్ముతున్నారు అని ఇదే పాఠశాలలో నవోదయ, గురుకుల, సైనిక్ కోచింగ్ సెంటర్స్ పేరిట హాస్టల్స్ ఏర్పాటు చేసి వేలు రూపాయలు వసూలు చేస్తున్నారు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న ఎమ్ ఈ ఒ మాత్రం స్కూల్ యాజమాన్యం తో ముడుపులు తీసుకొని తనకు ఎటువంటి సంబంధం లేనట్టు వ్యవరిస్తున్నారు అని అన్నారు. అనంతరం డిప్యూటీ డిఈఒ ,ఎమ్ఈఒ పై విచారణ చేసి స్లెట్, జీనియస్ గ్లోబల్ స్కూల్స్ ని సందర్శించి విచారణ చేశారు. ఈ విషయం పై డి ఈ ఒకి విచారణ లో జరిగిన వాస్తవ విషయాలు ను రాసి పంపిస్తాము అని డిప్యూటీ డి ఈ ఒవిద్యార్థి సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి



మంత్రాలయం(విజయసారథి):రంగరాయరరెసిడెన్సీ ప్రారంభోత్సవం లో పాల్గొన్న రాంపురం రెడ్డి సోదరులు.మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా సత్యనారాయణ రెడ్డి, ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రంగరాయరరెసిడెన్సీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, భాస్కర్,రాము, వీరారెడ్డి, రాఘవేంద్ర, ఏటీఎం భీమేష్, చెట్నేహాళ్ళి మల్లికార్జున,చిన్న వీరేష్ ఆధ్వర్యంలో మేళా తాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. ముందుగా దేవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం పెద్దాయన టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి గారికి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారికి శాలువ కప్పి, పూలమాలలు వేసి శ్రీశైలం మల్లికార్జున స్వామి శేష వస్త్రం కప్పి స్వామి వారి మెమొంటో అందజేసి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అరుణోదయ ఆధ్వర్యంలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుక



ఆమదాలవలస(విజయసారథి):ఆమదాలవలస పట్టణంలో అరుణోదయ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత దినోత్సవంలో ముఖ్య అతిథులుగా తూతిక జగదీశ్వర్ రావు జిల్లా ఆప్కో హ్యాండ్లూమ్ డివిజనల్ మోనిటర్ మోనిటరింగ్ ఆఫీసర్ రిటైర్డ్ దిలీప్ కుమార్ మాస్టర్ వీవర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చేనేత వస్త్రములనే ధరించుట ఆరోగ్యానికి మన శరీరానికి సంరక్షణ అని మన వస్త్రాల ద్వారా మనకు ప్రతిష్ట గౌరవం పెరుగుతుందని ఈరోజు వీవర్స్ లో ఉన్నటువంటి నేత కార్మికులు తగ్గిపోతున్న సందర్భంలో అన్ని తరగతులకు చెందినటువంటి ఆసక్తి కలిగినటువంటి మహిళలకు ఈ యొక్క నైపుణ్యతను శిక్షణను కల్పించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని ఈ అవకాశము ఆముదలవలస లో ఉన్న మహిళలు యువతీ యువకులు సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమము అధ్యక్షులు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది మున్సిపాలిటీలో ఉన్న అనేక మహిళలు పాల్గొన్నారు.

## నగరంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ




అనంతపురం(విజయసారథి):అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని నగరంలోని డిఆర్డిఏ కార్యాలయం నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు నిర్వహించారు. గురువారం జిల్లా పర్యాటక అధికారి మరియు నోడల్ అధికారి జయకుమార్ బాబు, మెప్మా పిడి విశ్వజ్యోతి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి, మెప్మా పిడి మాట్లాడుతూ అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో తిరంగ ర్యాలీలు నిర్వహించామన్నారు. జిల్లా అంతటా స్వయం సహాయక సంఘాలు తిరంగ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. తిరంగ రంగు థీమ్ వస్తువుల అమ్మకం, సెల్ఫీ బూత్‌ల ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జిల్లా పర్యాటక అధికారి, డిఆర్డీఏ పిడి శైలజ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో మహిళా సమాఖ్య కార్యాలయం నుంచి జేఎన్టీయూ ఆడిటోరియం వరకు తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సన్మానం



కర్నూలు(విజయసారథి):జనరల్ ట్రాన్స్ఫర్ ద్వారా ఈ తాండ్రపాడు పీహెచ్సీ నుండి ఇటీవలే బదిలీ అయిన మెడికల్ ఆఫీసర్ డా,విజయ మాధురి,ఏఎన్ఎం లను ఘనంగా సన్మానించిన పిహెచ్సి సిబ్బంది ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన మెడికల్ ఆఫీసర్ డా,విజయ మాధురి మాట్లాడుతూ ఉద్యోగం లో బదిలీ అనేది సర్వసాధారణం ఆయన ఇక్కడ అందరితో కలిసి పనిచేసి ఒక కుటుంబం లాగా కలసి పోయి ఇప్పుడు ఇక్కడినుండి బదిలి పై వెళ్ళడం బాధించే విషయం అయిన వెళ్ళక తప్పదన్నారుఈ సందర్భంగా పిహెచ్సి, ఎంఓ లు డా.మంజుష, డా,మనోజ్ కుమార్ మాట్లాడుతూ మనం ఎక్కడ పనిచేసిన ప్రజలకు మంచి పని చేయాలని సహ ఉద్యోగులతో కలసి మెలసి ఉండాలని సిబ్బందికి గుర్తు చేశారు ఈ సందర్భంగా పిహెచ్సి నుండి బదిలి పై వెళ్ళిన మెడికల్ ఆఫీసర్ డా ,విజయ మాధురి, ఏఎన్ఎం లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లో పిహెచ్సి సిబ్బంది మక్బూల్ ధానమ్మ. శ్రీనివాసులు సత్యనారాయణ శేఖర్, ఎం.ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎం,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కొరకు భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్

విశాఖపట్నం(విజయసారథి):జిల్లాలో మెట్రో రైల్, రైల్వేలైన్ విస్తరణ, గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టులకు భూ సేకరణ వేగవంతం చెయ్యాలని జిల్లా కలక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టరేట్ లో మెట్రోలైన్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ భూ సేకరణపై కలక్టర్ సమీక్ష చేసి మార్గదర్శకాలు జారీచేశారు. ఈ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టులకు భూ సేకరణ చేయుటతోపాటు, పరిహారం కూడా త్వరగా అందించాలని సూచించారు. పెందుర్తి, సింహాచలం నార్త్ స్టేషన్ మధ్యలో నిర్మించాల్సిన ఫ్లై ఓవర్ నిర్మాణం, దువ్వాడ సింహాచలం లైన్ల మధ్యలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సంబంధించిన భూ సేకరణపై సంబంధిత అధికారులతో చర్చించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్ 1లో భాగంగా మూడు కారిడార్లలో చేపట్టనున్న పనులకు సంబంధించి ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు . ఎంజాయ్ మెంట్ సర్వే నిర్మాణాల విలువను రైల్వే చట్టం ప్రకారం పూర్తి చేయాలన్నారు.భూ సేకరణలో నిబంధనలను అనుసరించి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలన్నారు. కాలపరిమితి దృష్టిలో పెట్టుకొని పనులు చేపట్టాలన్నారు. ఇంకా మిగిలి ఉన్న ఐఓసి గ్యాస్ పైప్ లైన్ల ఏర్పాటుకు జివిఎంసి, విఎంఆర్డిఎతో అధికారులు సహరించి పెండింగ్ ఉన్న అనుమతులు త్వరగా ఇవ్వాలన్నారు. జివిఎంసి పరిధిలో కౌన్సిల్ అనుమతి పొంది పరిహారం ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని జివిఎంసి అధికారులకు సూచించారు. నరవ గ్రామంలో భూ సేకరణ నూరుశాతం సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ భవాని ప్రసాద్, ఆర్డిఓ సంగీత మాదూర్, శ్రీలేఖ, భూ సేకరణ అధికారులు, తహసిల్దారులు, ఇఒసిఎల్, మెట్రో రైల్, రైల్వే జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి నేతలపై పోలీస్ కేసు

కడప,ఆగస్ట్7:వైసీపీ నేతలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అధిక సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారని ఎంపీడీవోకు కొంతమంది ఫిర్యాదు చేశారు. పులివెందులలో నిన్న జరిగిన ఘర్షణకు సంబంధించి తెలుగుదేశం వైసీపీ శ్రేణులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. టీ-డీపీకి చెందిన నలుగురు నేతలతో పాటు- మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. వైసీపీకి చెందిన ఇద్దరు నేతలతో పాటు- మరికొందరిపై పులివెందుల పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.

# జిల్లాలో సుమారు 5712 చేనేత కార్మికులకు నెలకు 4 వేలు చొప్పున ఎన్టిఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నాం

వెంకటగిరి/తిరుపతి(విజయసారథి):గురువారం 11వ జాతీయ చేనేత దినోత్సవం లో భాగంగా వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, చేనేత కార్మికులు కలసి వెంకటగిరి క్రాస్ రోడ్డు కూడలి నుంచి త్రీ భువన్ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు.గురవారం స్థానిక వెంకటగిరిలో 11 వ జాతీయ చేనేత దినోత్సవనీ లో భాగంగా నిర్వహించిన ర్యాలీ అనంతరం పద్మశాలి కళ్యాణమండపం నందు ఘనంగా ఏర్పాటు చేసిన 11 వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ స్థానిక వెంకటగిరి నియోజకవర్గ ఎం.ఎల్.ఏ కురుగొండ్ల రామకృష్ణతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనందరికీ జాతీయ చేనేత దోనోత్సవాన్ని ఆగస్టు 7, 2015వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం గుర్తించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం చేనేత దినోత్సవం ప్రతి సంవత్సరం చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు. గతసంవత్సరంలో కూడా ఇదే వేదిక మీద చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకున్నామని, అప్పుడు కూడా చాలా సమస్యలు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్బలంతో గడిచిన సంవత్సరం చాలా వరకు సమస్యలను మనం పరిష్కరించడం జరిగిందని, అవి కాకుండా నేతన్నలకు ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తోందని తెలిపారు. ఈ రోజు మనం జరుపుకుంటున్న ఈ వేడుకకు ఒక చరిత్ర ఉందని 1905, ఆగస్టు 7 న ప్రారంభం అయినటువంటి స్వదేశి ఉద్యమంలో స్వదేశీ పరిశ్రమలను ముఖ్యంగా చేనేత కార్మికులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. స్వదేశీ ఉద్యమం జరిగి ఈ రోజుకు సుమారు 120 సంవత్సరాలు అయిందన్నారు. దానిని స్మరించుకొని ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తిరుపతి జిల్లాలో సుమారు 6 వేలు పైన చేనేత కుటుంబాలు ఉన్నాయని, ముఖ్యంగా వెంకటగిరి, శ్రీకాళహస్తి,గూడూరు, నారాయణవనం లో ఉన్నారన్నారు. వెంకటగిరి పట్టు, కాటన్ చీరలు, జన్దారీ చీరలు ప్రసిద్ధి గాంచాయన్నారు. నారాయణవనం పెళ్లి పట్టు చీరలు, పుత్తూరు టవల్స్, దోతీలు ఇక్కడ బాగా ప్రసిద్ధి చెందినవి, జిల్లాలో దాదాపు 29 ప్రాధమిక చేనేత సహకార సంఘాలు పని చేస్తున్నాయని, వెంకటగిరిలో 7 సంఘాలు యాక్టివ్ గా పని చేస్తున్నాయని, 2024-25 సంవత్సరానికి గాను పి.ఎం ముద్ర యోజన పథకం క్రింద 148 మంది చేనేత కార్మికులకు రుణాలు ఇవ్వడం జరిగిందని, సుమారు 42 మంది చేనేత కార్మికులకు 41లక్షలతో రుణాలు మంజూరు చేశామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్. పెన్షన్ భరోసా కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని, ప్రతి నెలా 1 వ తారీకున మనం ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది తో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని, అందులో భాగంగా మన జిల్లాలో సుమారు 5712 చేనేత కార్మికులకు నెలకు 4 వేలు చొప్పున ఎన్టిఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నామన్నారు. వెంకటగిరి నందు కోటి యాభై రెండు లక్షలతో 182 చేనేత కార్మికులతో పోలేరమ్మ చేనేత క్లస్టర్, శ్రీకాళహస్తి నందు 191 మందితో 90 లక్షలతో శ్రీకాళహస్తీస్వర స్మాల్ క్లస్టర్, నారాయణవనంలో 171 మంది కార్మికులతో కోటి రూపాయలతో నారాయణవనం స్మాల్ క్లస్టర్ మంజూరు కాబడిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ఎక్జిబిశన్ ఎక్స్పోలలో వెంకటగిరిలో నైపుణ్యం గల చేనేత కార్మికులు నేచిన వెంకటగిరి పట్టు, కాటన్ చీరలు, జన్దారీ చీరలను టాటా,తనేరా, ఆదిత్య బిర్ల, గౌరంశ వంటి ప్రసిద్ధి సంస్థలు కొనుగోలు చేస్తున్నాయన్నారు. గడిచిన రెండువారాలు క్రితం శ్రీ లంకా శ్రీనివాసులు వారికి ప్రతిష్టాత్మకమైన సంత్ కబీర్ అవార్డు రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి అవార్డు మన జిల్లాకు రావడం చాలా గర్వకారణమని అందుకు కారణమైన వెంకటగిరికి చెందిన చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని వీరికి సభా ముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. చేనేత రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు సంత కబీర్ అవార్డును ఈ రోజున శ్రీనివాసులు గారు ప్రధాన మంత్రి గారి చేతుల మీదుగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మరో గొప్ప విషయం ఏంటంటే జరిగిన వారం రోజుల్లోనే మన కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి ఒక జిల్లా ఒక ప్రోడక్ట్ అవార్డులో దేశంలోనే వెంకటగిరి చీరలకు గోల్డెన్ అవార్డు రావడం జరిగిందని ఆ అవార్డును కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోషల్

### జిల్లాలో నేటి నుండి చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూం కార్మికులకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితం

### ఘనంగా నిర్వహించిన 11 వ జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్




చేతుల మీదుగా నేను అందుకోవడం జరిగిందని అన్నారు. గౌ. ముఖ్యమంత్రివర్యులు తిరుపతి జిల్లాలో నేటి నుండి చేనేత కార్మికులకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నారని అలాగే పవర్ లూం కార్మికులకు 500 యూనిట్లను అందివ్వనున్నారని అన్నారు. ప్రభుత్వంపై ఎంతో ఆర్థిక భారం ఉన్నప్పటికీ చేనేతల మేలుకోరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉచితంగా కరెంటును అందిస్తున్నదని దీనికి చేనేతలు ప్రభుత్వం పట్ల కృతజ్ఞత చూపాలని అన్నారు. చేనేత కార్మికులకు మరింత ప్రోత్సాహకాన్ని అందించేలా ముద్ర లోన్లు అందివ్వాలని ఎల్డిఎంని ఆదేశించారు. చేనేతలకు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, మీ సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తామని తెలిపారు. వెంకటగిరి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ.. దేశంలోనే వెంకటగిరి చీరలకు అత్యంత డిమాండ్ ఉన్నందునగౌ. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రైతుల తర్వాత చేనేత కార్మికులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారికి మరిన్ని ప్రోత్సాహకాలను అందిస్తూ వారిని అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. జిల్లాలోని ప్రజలు వెంకటగిరి చేనేత కార్మికులు వేసిన డిజైన్లను విరివిగా ఆదరించాలని కోరారు. వారికి మరింత ప్రోత్సాహకాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి చేనేతలకు రూ. 60 లక్షల ముద్ర వీవర్స్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడి రమేష్, ఎల్ డి ఎం గుంటూర్ రవికుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు,చేనేత సంఘ నాయకులు గంగాధర్, విశ్వనాధన్, లక్ష్మీపతి, సత్యనారాయణ, రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కన్వేయన్స్ డీడ్ పట్టాలకు త్వరితగతిన రిజిస్ట్రేషన్లు

### భూముల క్రమబద్ధీకరణతో పాటు వాటికీ ప్రాధాన్యత ఇవ్వాలి

### రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్టణం(విజయసారథి):వివిధ మార్గాల్లో కన్వేయన్స్ డీడ్ పట్టాలు పొందిన లబ్దిదారులకు త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేయాలని జోనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలు నెం.30, నెం.45ల ద్వారా నిర్వహిస్తున్న భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియతో పాటు వీటికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భీమిలి, విశాఖపట్టణం డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై సమీక్షించిన ఆయన పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జీవో నెం.27 ప్రకారం ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, జీవో నెం.30 ద్వారా ఆక్రమణల క్రమబద్ధీకరణ తాజా స్టేటస్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీవో నెం.296 ప్రకారం వివిధ రూపాల్లో పట్టాలు పొందిన లబ్ధిదారులకు ఇంత వరకు చేసిన రిజిస్ట్రేషన్ల గురించి ఆరా తీశారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి... ఎన్నింటికి పరిష్కారం చూపారు అనే అంశాలపై లోతుగా సమీక్షించారు. కన్వేయన్స్ డీడ్ పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రోజు 30 రిజిస్ట్రేషన్ల చేయాలనే లక్ష్యంతో ప్రతి తహశీల్దార్ పని చేయాలని ఆదేశించారు. మొత్తం ప్రక్రియను రెండు నెలల్లో పూర్తి చేయాలని నిర్దేశించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, పలువురు తహశీల్దార్లు, ల్యాండ్ సెక్షన్, యూఎల్సీ విభాగాల అధి

## మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలి

### - వీఎంఆర్డీఏ, జీవీఎంసీ కమిషనర్లతో జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం(విజయసారథి):విశాఖ నగరంలో చేపట్టాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని రకాల సాంకేతిక అంశాలను, టెండర్ల ప్రక్రియలను త్వరితగిన పూర్తి చేయాలని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో



గురువారం తన ఛాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విశాఖపట్టణం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల వరకు విస్తరించిన వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టాల్సిన 25 మాస్టర్ ప్లాన్ రోడ్లపై సమీక్షించారు. ఏయే చోట్ల ఎంత భూమి అవసరం, స్థానిక సమస్యలు, ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు. భూసేకరణ, టెండర్లు, టీడీఆర్ ల జారీ ప్రక్రియలను నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలని సూచించారు. టెండర్ల ప్రక్రియలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ రెండో వారం నుంచి పనులు మొదలు పెట్టాలని నిర్దేశించారు. పనులను ముమ్మరం చేయాలని, 2026 జూన్ లేదా జూలై నాటికి రోడ్లు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఆర్‌డబి, ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులు సమన్వయం వహించి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.

## నెల్లిపూడి లోఘనంగా ఆయిల్ ఫామ్‌తోటల విస్తరణ మహోత్సవం



కాకినాడ(విజయసారథి): కాకినాడజిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామశివారుమద్దుకూరిపెద్దకాపు ,శ్రీనివాసరావు గలవ్యవసాయ క్షేత్రంలో గురువారంపతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం మరియు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పామాయిల్ రైతులకు ఆయిల్ ఫామ్ విస్తరణ అవగాహన సదస్సుకు పత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభరాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధికారులతో కలిసిముందుగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పామాయిల్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం మైక్రో ఇరిగేషన్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ఈ ప్రాంతరైతులు పామాయిల్ తోట లు వేయడం వలన అధిక లాభాలు పొందవచ్చునని అన్నారు. మరియుకాకినాడ జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీ.వి. వి. వి. ప్రసాదరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పామాయిల్ రైతులకు ప్రభుత్వం నుండి అనేక రాయితీతోపాటుసబ్సిడీతోపాటు మొక్కలు ఉచితంగా రైతులకు అందజేస్తామని వివరించారు. టిడిపి నాయకులు పర్వత సురేష్, బద్ది రామారావు ,వెన్న శివ, జనసేన కన్వీనర్ మేడిశెట్టి బాబీ, అదేట్రా వరహాలుబాబు, శంఖవరం, రౌతులపూడి ఇంచార్జ్ ఉద్యానశాఖ అధికారి కె. దివ్యశ్రీ, పతంజలి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెద్దాపురం వి.పట్టాభిరామ్, ఏజీఎం డి. రవీంద్ర, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఉద్యాన శాఖ సిబ్బంది, పతంజలి ఫుడ్స్ సిబ్బంది, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ సిబ్బంది అధిక సంఖ్యలో రైతులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్7: ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com